రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## పరవళ్ళు తొక్కుతున్న సురసముద్రం

**ఆమనగల్లు, సెప్టెంబర్08, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలోని సురసముద్రం చెరువు నీటి నిలువ గరిష్టస్థాయికి చేరుకుని క్రిందకి పరవళ్ళు తొక్కుతుంది. శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి చెరువు పూర్తిస్థాయిలో నిండిపోయింది. ఎగువ ప్రాంతాల నుండి భారీ స్థాయిలో వరద నీరు వచ్చి చేరుతుం డడంతో అలుగు భారీగా పారుతూ దిగువ ప్రాంతానికి ఉరకలెత్తి పోతుంది. చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్‌చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, కౌన్సిలర్లు చెక్కాల లక్ష్మణ్, చెన్నకేశవులు, తల్లోజు విజయ్‌కృష్ణతో కలిసి కమీషనర్ వసంతరెడ్డి చెరువును సందర్శించారు.



దిగువ భాగానికి భారీగా వెళుతున్న నీరు

## నేడు వినాయక నిమజ్జనం.. సిపి ఏర్పాట్ల పరిశీలన

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లోని లక్ష్మినారాయణ చెరువులో సోమవారం నుంచి వినాయక నిమజ్జన కార్యక్రమం ప్రారంభం కానుంది. రాచకొండ సీపీ సుధీర్ బాబు ఆదివారం సాయంత్రం చెరువుకట్ట వద్దకు చేరుకొని గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 3వ రోజు సోమవారం పూజలందుకున్న వినాయక విగ్రహాలను చెరువులో నిమజ్జనం చేసేందుకు నిర్వాహకులు సిద్ధమవుతున్నారు. రాచకొండ సీపీ సుధీర్‌బాబు పోలీసు అధికారులతో కలిసి చెరువుకట్టపై చేసిన పలు ఏర్పాట్లను చూసి నిర్వహణపై సమీక్ష జరిపారు. బారికేడ్లు, క్రేను సౌకర్యం, విద్యుత్ లైట్లు, నిమజ్జన వాహనాల రాకపోకలు, ట్రాఫిక్ నియంత్రణ, ఆరోగ్య శిభిరం, అంబులెన్సు, గజీతగాళ్లు, బందోబస్తుపై సీపీ పలు సూచనలు చేశారు. మల్కాజ్‌గిరి డీసీపీ పద్మజ, ఏసీపీ చ క్రపాణి, ఘట్‌కేసర్, పోచారం ఐటీసీ ఇన్‌స్పెక్టర్లు ఎస్.సైదులు, బి.రాజువర్మ తదితరులు ఉన్నారు. భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి నాయకులు కూడా ఎదులాబాద్ చెరువును సందర్శించి ఏర్పాట్లపై అధికారులు, నిర్వహకులతో చర్చించారు.



ప్రజాభవన్‌లో వినాయకుడికి పూజలు చేస్తున్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ నూతన అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్ మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్

## వినాయకుడికి ప్రముఖుల పూజలు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :** వినాయక చవితి సందర్భంగా ప్రజాభవన్‌లో నిర్వహించిన వినాయక పూజా క్రతువులో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ నూతన అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డితో కలిసి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు అతలాకుతలం అయిన బాధితులు త్వరగా కోలుకోవాలని వినాయకుడిని ప్రార్థించినట్లు తెలిపారు. కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు పేదలకు గడప గడపకు చేరేలా గణపయ్య దీవెనలు ఉండాలని దేవుడిని కోరినట్లు తెలిపారు.

# నిండుకుండల్లా చెరువులు

## ఆనందంలో రైతులు : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 8,(ప్రభాతవార్త):** ఇటీవల కురిసిన వర్షాలకు గ్రామాల్లోని చెరువులు, కుంటలు నిండు కుండలను తలపిస్తున్నాయని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని గుర్రంపల్లి, ఎదిర గ్రామాలలో గల చెరువులు అలుగు పారుతున్న సందర్భంగా ఎమ్మెల్యే గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరుణ దేవుడు కరుణించడం వల్లన చెరువులు, కుంటలకు నీటితో కళ వచ్చిందని అన్నారు. నీరు రావడం వల్లబోరుబావులలో నీటి మట్టం పెరుగుతుందని అన్నారు. బోరుబావులలో నీటి శాతం పెరిగితే రైతులు ఎక్కువ పొలాల్లో వ్యవసాయం చేసుకునేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చలివేంద్రంపల్లి రాజు, కృష్ణారెడ్డి, బిసి సెల్ తాలుక అధ్యక్షుడు చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు వడ్డె వెంకట్‌రాములు, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వెంకటనర్సింహారెడ్డి, ఎంపిటిసిల సంఘం మాజి మండల అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, మాజి ఎంపిటిసి రజిత, మాజి సర్పంచ్‌లు బాల్‌రాజు. యాదయ్య, శివమౌళి, గోపాల్, నాయకులు అన్వర్, నర్సింహులు, మల్లేష్, రమేష్, అంజనేయులు, రవి,చందునాయక్, సలీమ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

### భీమారం ఆనకట్టను పునరుద్ధరించాలి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 7) :** నిజాం కాలంలో నిర్మించిన నీటి వనరులను కాపాడి భూగర్భ జలాల తోడ్పాటుకు దోహదపడాల్సిన అవసరం ప్రభుత్వంపై ఎంతైనా ఉందని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు ప్రభుత్వాన్ని కోరారు. ఫరూఖ్‌నగర్ మండలంలోని భీమారం ఆనకట్టను ఆదివారం సాయంత్రం స్థానిక మాజీ ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు తదితర టీడీపీ నేతల బృందంతో కలిసి పరిశీలించారు. నిజాం కాలంలో నిర్మించిన భీమారం ఆనకట్టకు పురాతన చారిత్రాత్మక విశేషం ఉందన్నారు. కొం దుర్గు ఎగువ ప్రాంతాల నుండి వచ్చే భారీ వరద నీరు చించోడు వాగు ద్వారా ఆనకట్టకు చేరుకుంటుందని తెలిపారు. ఇక్కడి నుండి సూరారం పాటు కాలువ ద్వారా బాలానగరన మండలంలో దాదాపు 300 ఎకరాల ఆయ కట్టుగా రైతులు వ్యవసాయాన్ని పండిస్తారని తెలిపారు. ఈ నీరు డిండి ప్రాజెక్టుకు కూడా చేరుకుంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం భీమమారం ఆనకట్టకు ఉన్న గేట్లను కొందరు ఎత్తుకెళ్లారని ఫలితంగా నీరు నిలువకుండా వెళ్లిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎంతో పటిష్టమైన చించోడు ఆనకట్ట వాడుకలోకి వస్తే ఇక్కడి రైతాంగానికి, వ్యవసాయానికి ఎంతో చేదోడు వాదోడుగా ఉంటుందని అన్నారు. నీటి వనరులు సమృద్ధిగా ఉంటాయని పేర్కొన్నారు. భీమారం ఆనకట్టను సంద ర్శించిన వారిలో టీడీపీ బృందం నాయకులు కుమార్ గౌడ్,భాస్కర్ గౌడ్, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్‌రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, నాగులపల్లి అంతయ్య, మద్దూరి రాజు, రైతు బీరయ్య తదితరులు పాల్గొన్నారు.



భీమారం ఆనకట్టను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే బక్కని



గంగమ్మతల్లికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## తీజ్ పండుగను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలి

### ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.రాంబాల్ నాయక్



తీజ్ వేడుకల్లో పాల్గొన్న ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాంబల్ నాయక్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 08) :** తీజ్ పండగను ప్రభుత్వం గుర్తించి, అధికారికంగా నిర్వహించాలని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.రాంబాల్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేశంపేట మండలం దేవునిగుడి తండాలో జరిగిన తీజ్ వేడుకలకు రాంబాల్ నాయక్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో 14 కోట్ల మంది మాట్లాడే భాష గోర్ బోలీని రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్డులో చేర్చాలని, అదేవిధంగా బంజారా భాష సంస్కృతి, సాంప్రదాయాలు, పండగలు, పెళ్ళిళ్లను రక్షించుకుందామని ఆయన పిలుపునిచ్చారు. రోజురోజుకు లంబాడీ భాషను, ఈ వేషాలను, ఈ సంస్కృతి, సాంప్రదాయాలు కనుమరుగు అయ్యే ప్రమాదం ఉందని, అందుకోసమే ప్రతి ఒక్క లంబాడీ బిడ్డ ఈ గోర్‌బోలీ భాషను రక్షించడానికి నడుము కట్టాల్సిన అవసరం ఉందని, లంబాడీ హక్కుల రాష్ట్ర కమిటీ దీనికోసం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో, అన్ని నియోజకవర్గాల్లో, అన్ని మండలాల్లో, తండాలలో కమిటీలను ఏర్పాటు చేసి ముందుకు కదులుతుందని అందుకోసమే ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. రాబోయే డిసెంబరు 22న హైదరాబాద్‌లో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసి ఈ సందేశాన్ని దేశవ్యాప్తంగా ఉన్న అన్ని పార్టీల నాయకులతో చర్చించి గోర్‌బోలీని రక్షించాలని పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వి. బద్రి నాయక్, శంకర్ నాయక్, మాజీ సర్పంచ్ లక్ష్య నాయక్, వి. బాలు నాయక్, మాజీ ఎంపీటీసీ రాములు నాయక్, హనుమాన్ నాయక్, శ్రీను నాయక్, దేవిలాల్ చవాన్, చందు నాయక్, రాము నాయక్, శంకర్ నాయక్, నిరంజన్ నాయక్, సోమ్లా నాయక్, ఉద్యోగ సంఘాల నాయకులు, గిరిజన మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని భారీ ర్యాలీ నిర్వహించారు.

## గిరిజన సంస్కృతిని పరిరక్షించుకోవాలి

### తీజ్ ఉత్సవాల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### తండాల అభివృద్ధిని అడ్డుకుంటున్న చీడపురుగులు

### తీజ్ వేడుకల్లో ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 07) :** కొందరికి సంస్కారం ఉండాలి.. సంస్కారం లేకుండా గిరిజన తండాలకు వచ్చి కొందరు తండాల అభివృద్ధికి అడ్డుపడుతున్నారంటూ గిరిజన తీజ్ వేడుకల్లో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేశంపేట మండలంలోని దేవునిగుడి తండాలో గిరిజన లంబాడి సోదర సోదరీమణులు అంగరంగ వైభవంగా జరుపుకునే తీజ్ పండగ ఉత్సవాల్లో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. గిరిజన సంప్రదాయ వేడుకలతో పాటు వారితో కలిసి ఆటపాటల్లో తనదైన శైలిని ప్రదర్శించారు. గిరిజన ప్రజలతో కలిసి ఆయన చలాకీగా నృత్యం చేశారు. ఎమ్మెల్యే శంకర్ నేతృత్వంలో పండగ వేడుకల్లో ఉత్సాహం, హుషారు నెలకొంది. ఈ పండగను ఉద్దేశించి ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ ఎంతో వైభవంగా పండగను జరుపుకోవడం సంతోషకరమని, గిరిజన సంస్కృతిని కాపాడుకోవాలని కోరారు. తీజ్‌ను పూజించి తొమ్మిదవ రోజు నిమజ్జనం చేస్తారని, ప్రతి ఏటా ఆషాడ మాసంలో గిరిజన యువతులు తొమ్మిది రోజుల పాటు భక్తి శ్రద్ధలతో నవధాన్యాల మొలకలకు పూజలు చేయడం ఈ పండగ ప్రత్యేకత అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీష్ అప్ప, మండల అధ్యక్షులు గూడ వీరేష్, మాజీ జడ్పీటీసీ విశాల శ్రావణ్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, భాస్కర్ గౌడ్, గిరి యాదవ్, పర్వతాలు, సురేష్ రెడ్డి, ఆనంద్, రాజేందర్ రెడ్డి, రమేష్, రూప్లానాయక్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

### దేవునిగుడితండాలో..

**కేశంపేట, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** గిరిజనులు తమ సాంప్రదాయాలను పాటిస్తూ తీజ్ పండుగను జరుపుకోవడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని దేవుని గుడి తండాలో నిర్వహించిన తీజ్ పండుగకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజనులతో కలిసి జానపద నృత్యాలు వివిధ రకాల సంప్రదాయ కార్యక్రమాల్లో పాల్గొనా న్నరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులు ప్రకృతిని పూజిస్తూ వర్షాకాలన్ని ఆహ్వానిస్తూ ప్రత్యేక పూజలు చేయడం వారికి గొప్ప వరం వంటిదని అన్నారు.అనాధిగా వస్తున్న గిరిజన సంస్కృతి సాంప్రదాయాలకు భాగమైన తీజ్ వంటి పండుగలను జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్ తాజా మాజీ జెడ్పిటిసి విశాల శ్రవన్‌రెడ్డి బ్లాక్ కా ంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్ నాయకులు పల్లె ఆనంద్ కుమార్ కరుణాకర్‌రెడ్డి భాస్కర్ గౌడ్ గిరి యాదవ్ అనుమగల రమేష్ పర్వతాలు సురేష్‌రెడ్డి పల్లె బాలిశ్వర్ రాజేందర్ రెడ్డి రమేష్ రుప్లానాయక్ కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



తీజ్ వేడుకల్లో నవధాన్యాల మొలకలను ఎత్తుకున్న ఎమ్మెల్యే శంకర్

## తలకొండపల్లిలో భారీవర్షం

### తెగిన కుంటలు.. నిండిన చెరువులు

### పరిశీలించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



రాంపూర్ గ్రామంలో సూర్యారావు చెరువు అలుగుపాతున్న దృశ్యం

**తలకొండపల్లి, ప్రభాతవార్త, (సెప్టెంబరు 7) :** తలకొండపల్లిలో కురిన భారీ వర్షానికి కుంటలు, చెరువులలోకి భారీగా వరద నీరు రావడం జరిగింది. శనివారం రాత్రి 11 గంటల నుంచి 2 గంటల వరకు కురిసిన భారీ వర్షానికి అనేక కుంటలు నిండిపోయాయి. గత మూడు రోజులుగా కరుస్తున్న వర్షంతో మండలంలోని మొత్త 136 చెరువులు కుంటలలోకి భారీగా వరద నీరు రావడం జరిగింది. మళ్లీ శనివారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి కుంటలు మొత్తం నిండి అలుగు రావడంతోపాటు అక్కడక్కడ గండిపడి తెగిపోయ్యాయి. మండలంలో ఎన్నాడు కురవని వర్షం 7.8నుంచి 11.10 సెంటీమీట్ల వర్షం కురవడంతో పెద్ద సూరారం పెద్ద చెరువు చీపునుంతల గ్రామంలో అమ్రాయిచెరువు పడకల్‌లోని వీరన్న చెరువు చుక్కా పూర్ గ్రామంలోని కుంటలు తెగిపోయాయి.



పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

### పరిశీలించిన ఎమ్మెల్యే

మండలంలో కురిసిన భారీవర్షానికి తెగిపోయిన కుంటలను ఆదివారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి సందర్శించారు. మండలంలోని పడకల్ గ్రామంలోగల వీరన్న చెరువు తెగిపోవడంతో గండిపడిన ప్రదేశాన్ని అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. తెగిపోయిన కుంటలు చెరువులకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్‌రెడ్డి సింగిల్ విండో చైర్మన్ కేశవరెడ్డి మాజీ సర్పంచు శ్రీశైలం తిరపతి మాజీ ఎంపిటిసి జోగురమేష్ నాయకులు మహేష్ సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చీపునుంతల అమ్రాయ్ చెరువుకు పొంచిఉన్న ముప్పు

## గణనాధుని సేవలో చైర్‌పర్సన్ పావనియాదవ్

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఇబ్ల్యుఎస్‌కాలనీ స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన విఘ్నేశ్వరస్వామికి మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్‌లు ప్రత్యేక పూజలు చేయగా నిర్వహకులు తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు బర్ల శశికళ, కడుపొల్ల మల్లేశ్, బేతాల నర్సింగ్‌రావు, కుతాడి రవీందర్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలు యాదవ్, ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, కాలనీ అధ్యక్షులు కేశవపట్నం అంజనేయులు, నాయకులు దంతాల వెంకటయ్య, శశిధరణ్, పాల్గొన్నారు.

## ప్రపంచ మార్గదర్శకులు గురువులే

### మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 07) :** ఈ ప్రపంచానికి మార్గదర్శకులు గురువులేనని, గురువు లేనిదే సమాజంలో రాణించలేమని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి అన్నారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం షాద్‌నగర్ పట్టణంలోని బుగ్గారెడ్డి గార్డెన్‌లో షాద్‌నగర్ రెడ్డి మహిళా సేవా సమితి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు, అంగన్ వాడీలకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్ కుమార్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ విశాల శ్రావణ్ రెడ్డి, వెంకట్‌రెడ్డిలు హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివి రాష్ట్రపతి, శాస్త్రవేత్తలు, కలెక్టర్లు, ఇంజనీర్లుగా ఎంతో మంది ఎదిగిన వారు ఉన్నారని గుర్తుచేశారు. ఉత్తర ఉపాధ్యాయులుగా అవార్డు స్వీకరించిన వారికి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మహిళ అధ్యక్షురాలు అరుంధతి, మదన్‌మోహన్ రెడ్డి, శంకర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, పి. వెం కట్‌రాంరెడ్డి, రవీందర్ రెడ్డి, సురేష్ రెడ్డి, మధుకర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, లక్ష్మీ రెడ్డి, ఉమారెడ్డి, మంజుల రెడ్డి, సునీల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలతో నష్టపోయిన వివరాల నివేదికలను సమర్పించాలి

### సెర్ఫ్ సీఈఓ, జిల్లా ప్రత్యేక అధికారి దివ్యదేవరాజన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలు, గృహాల ,పశు సంపద వివరాల నివేదికలను సమర్పించాలని సెర్ఫ్ సీఈఓ, జిల్లా ప్రత్యేక అధికారి దివ్య దేవరాజన్ అధికారులకు సూచించారు.ఆదివారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో వర్షాల వల్ల జరిగిన నష్టాలపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి సెర్ఫ్ సీఈఓ దివ్య దేవరాజన్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ....వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి నష్టపోయిన రైతుల వివరాల నివేదికలను సమర్పించాలన్నారు.గ్రామాల్లో ప్రజలు ఏ ఒక్కరూ కూడా నష్టాల వివరాలను నమోదు చేయలేదు.అనే ఫిర్యాదులు రాకుండా అధికారులు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆమె అన్నారు.వర్షాల కారణంగా కూలీపోయిన ఇండ్లు,ప్రభుత్వ కార్యాలయాలు,పాఠశాలు అంగన్‌వాడీ భవనాలతో పాటు పశుసంపద నష్టాలను కూడా సమర్పించాలని ఆమె సూచించారు. దెబ్బతిన్న రహదారుల వివరాలను కూడా పంచాయతీ రాజ్,ఆర్‌అండ్‌బి ఇంజనీర్లు నివేదికలు తయారు చేయాలని ఆమె తెలిపారు.వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు పంట నష్టాల నివేదికలు సమర్పించాలని జిల్లాలోని చెరు వులు, కుంటల వివరాలను ఇరిగేషన్ అధికారులు అడిగి తెలుసుకున్నారు. సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణాలకు భూములను కేటాయించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ కు సూచించారు.అనంతరం వికారాబాద్ మండలం ఎర్రవల్లి గ్రామంలోని పంట నష్టాలను అధికారులతో కలిసి సెర్ఫ్ సీఈవో దివ్య దేవరాజన్ పరిశీలించారు.పంట నష్టంపై తెలుసుకోవడానికి అధికారులు గ్రామాల్లోకి వస్తున్నారని రైతులను అడిగి తెలుసుకోగా ,అధికారులు పొలాల వద్దకు వచ్చి తెలుసుకుంటున్నారని ఆమెకు తెలిపారు.సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్,తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి ,వికారాబాద్ ఆర్డీఓ వాసుచంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



పంట పొలాల్లో రైతులతో మాట్లాడుతున్న దివ్య దేవరాజన్



## మహనీయుడు మాణిక్‌రావు

### శశిప్రభ, బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడిన దివంగత మాజీ మంత్రి మాణిక్‌రావు మహనీయుడని ఆయన సతీమణి శశిప్రభ ఆర్‌బిఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి కొనియాడారు. ఆదివారం మాణిక్‌రావు 8వ వర్ధంతి సందర్భంగా తాండూరు పట్టణంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగున్నర దశాబ్దాల పాటు రాష్ట్ర రాజకీయాలలో చురుకైన పాత్ర పోషించారని అన్నారు. మాణిక్‌రావు వరుసగా 14 ఏళ్ళ పాటు క్యాబినెట్ మంత్రిగా కొనసాగుతు చరిత్ర సృష్టించారని గుర్తుచేశారు. జిల్లాలో కనీస వసతులు లేని సమయంలో మాణిక్‌రావు రహదారులు, విద్యుత్, పరిశ్రమలు, ఉపాది కల్పన, గృహనిర్మాణాలు తదితర అంశాలకు ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధి చేసారని చెప్పారు. ఒకాకొక దశలో ఏకగ్రీవ ఎమ్మెల్యేగా గెలుపొంది చరిత్ర సృష్టించారని అన్నారు. అప్పట్లో ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి రేసులో ఉన్నారని గుర్తుచేశారు. బిసి,ఎస్‌సి, ఎస్‌టి మైనార్టీ వర్గాలు ఆయనను ఎన్నటికి మర్చిపోలేరని తెలిపారు. ఇలా ఉండగా మాణిక్‌రావు తనయుడు యం.రమేష్, చంద్రశేఖర్ తనయుడు యం,రాకేష్,యం. నారాయ న్‌రావు తనయుడు యం,రోహిత్ అధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. తమ తండ్రి ఈ ప్రాంతానికి చేసిన సేవలను కొనియాడారు. హైకోర్టు అడ్వకేట్ రామక్రిష్ణ, రఘు ముదిరాజ్, మునిసిపల్ చైర్‌పర్సన్ స్వప్న పరిమళ్, మాజీ మునిసిపల్ చైర్మెన్ పి.లక్ష్మారెడ్డి, డాక్టర్ సంపత్‌కుమార్, మా జీ జడ్‌పిటిసి ధారాసింగ్, పి.ఉత్తంచంద్, జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

## దేశ సంస్కృతి సంప్రదాయాలు చాలా గొప్పవి - రమేష్ యాదవ్


పూజ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు రమేష్ యాదవ్,భక్తులు

**యాకుత్‌పుర,సెప్టెంబరు 8 ప్రభాతవార్త :** మన దేశ సంస్కృతి,సంప్రదాయాలు చాలా గొప్పవని భాగ్యనగర్ జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు,క్రాంతి అసోసియేషన్ అధ్యక్షులు బి.రమేష్ యాదవ్ అన్నారు.లాల్‌దర్వాజ పూల బండ శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన శ్రీ గణనాధునికి రమేష్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహేష్,సంతోష్,రాజు,ప్రతాప్ సింగ్,మితేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

### పురానాపూల్‌లో వైభవంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

**చార్మినార్,సెప్టెంబరు 8 ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతనగరంలో అత్యంత వైభవంగా శ్రీ గణేష్ నవరాత్రి మహోత్సవాలు కొనసాగుతున్నాయి. అలియాబాద్, పురానాపూల్,లాల్‌దర్వాజ,ఛత్రినాక,ఉప్పుగూడ,దూద్‌బౌలి,శివగంగానగర్,ఘాన్సీ బాజర్,కోకరివాడి,షక్కర్‌కోట,చేలాపుర,గౌలిపుర, మీరాలంమండి,కందికల్‌గేట్,బేలాతో పాటు పలు ప్రాంతాల లో మండపాల నిర్వాహకులు ఈ నెల ఏడవ తేదీన వినాయక చవితి సందర్బంగా భారీ గణనాధులను ప్రతిష్టించారు. భక్తులుఅత్యంత భక్తి శ్రద్దలతో శ్రీ విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరుపుతున్నారు.పురానాపూల్ గల్లీవీధి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ వినాయకుని విగ్రహం ప్రతిష్టించారు.గత నలభై నాలుగు సంవత్సరాలు నుంచి గల్లీవీధి యూత్ అసోసియేషన్ ప్రతీ సంవత్సరం గణేష్ నవరాత్రి ఉత్సవాలనుఎంతో వైభవంగా నిర్వహిస్తున్నది.గణేష్ గణరాత్రి ఉత్సవాలు సందర్బంగా దక్షిణ మండలం పోలీసులు గట్టి బందో బస్తును ఏర్పాటు చేశారు.

## ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి


రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్‌ను కలిసి అభినందనలు తెలియజేస్తున్న పాతబస్తీ కాంగ్రెస్ నాయకులు ముత్యం యాదవ్,శ్యాంరావ్ ముదిరాజ్

**చార్మినార్,సెప్టెంబరు 8 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్‌గా నియమితులైన టిపిసిసి సీనియర్ ఉపాధ్యాక్షులు జి.నిరంజన్‌ను పాతబస్తీకి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముత్యం యాదవ్, శ్యాంరావు ముదిరాజ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు.వారు చైర్మన్ నిరంజన్‌కు పుష్ప గుచ్చాలు అంద జేసి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్బంగా కాంగ్రెస్ నాయకులు ముత్యం యాదవ్,శ్యాంరావు ముదిరాజ్‌లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం పాటు పడుతున్నదని తెలిపారు.పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### కార్యాలయంలో ఘనంగా గణనాథుడికి పూజలు


డిప్యూటీ మేయర్ కార్యాలయంలో గణపతికి పూజలు చేస్తున్న శోభన్ రెడ్డి

**తార్నాక, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** వినాయక చవితిని పురస్కరించుకొని నగర డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయంలో బొజ్జగణపతిని ప్రతిష్టించారు. ఈ సందర్బంగా టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతోశోభన్‌రెడ్డి గణనాధుడికి సిబ్బందితో కలిసి ప్రత్యేక పూజలు చేశారు.

## వినాయకచవితి మన దేశ సంస్కృతిని, సాంప్రదాయాలను తెలియచేస్తుంది

-బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్.గౌతంరావు


వినాయక చవితి ఉత్సవాలలో బీజేపీ హైదరాబాద్ జిల్లా నాయకులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** వినాయక చవితి పండుగ మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలను తెలియచేస్తుందని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్.గౌతంరావు అన్నారు. వినాయకచవితి సందర్బంగా శనివారం బీజేపీ నగర కార్యాలయంలో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా గౌతంరావు మాట్లాడుతూ యువత పెద్ద ఎత్తున ఐకమత్యంతో జరుపుకునే పండుగలలో వినాయకచవితి ప్రధానమైనదని అన్నారు. వినాయక చవితి సందర్బంగా నగర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మహంకాళి, సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు శ్యాం సుందర్‌గౌడ్, పార్టీ నేతలు కృష్ణగౌడ్, సూర్య ప్రకాష్ సింగ్, శ్యాంరాజ్, వెంకటస్వామి, పవన్‌మహేష్, రమేష్‌యాదవ్ పాల్గొన్నారు.

### మహేష్‌కుమార్‌గౌడ్‌ను అభినందించిన లక్‌పతి, తొలుపునూరి


పిసిసి నూతన అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను అభినందిస్తున్న కాంగ్రెస్ నేతలు లక్‌పతి యాదగిరిగౌడ్, తొలుపునూరి కృష్ణగౌడ్ తదితరులు

**హైదరాబాద్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త** పిసిసి నూతన అధ్యక్షుడుగా నియమితులైన ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్‌ను పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కలుసుకొని అభినందనలతో ముంచెత్తారు. ఆదివారం పిసిసి కార్యదర్శి లక్‌పతి ఎ.యాదగిరిగౌడ్, ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తొలుపునూరి కృష్ణగౌడ్‌లు మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలుసుకొని అభినందించారు. ఈ సందర్బంగా ఆయన్ను శాలువ, పుష్పగుచ్చాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో లేబర్ బోర్డుమాజీ వైస్‌చైర్మన్ నాగభూషణం, అంబ ర్‌పేట సీనియర్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, జితేందర్, తొలుపునూరి నరేష్‌గౌడ్, నాని తదితరులు పాల్గొన్నారు.

## మణికొండలో బిఆర్ఎస్‌ను తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతాం

### - మాజీ మంత్రి సబితారెడ్డి


మణికొండ బిఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో మాజీమంత్రి సబితారెడ్డిని సన్మానిస్తున్న సీతారాం ధూళిపాళ్ల, ఉపేంద్రనాథ్‌రెడ్డిలు.

**నార్సింగి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో బిఆర్ఎస్ పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతామని మాజీమంత్రి పి.సబిత ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సబితారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఎనమిది నెలలవుతున్నా ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చలేక, నిర్వీర్యం చేస్తుందన్నారు. కొండంత హామీలిచ్చి గోరంత చేస్తుందని విమర్శించారు. అలవిగాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తుందన్నారు. హామీల అమలులో ఘోరంగా విఫలమైందన్నారు. గత దశాబ్దా కాలంలో మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణను దేశంలోనే అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపారని గుర్తు చేశారు. గతంలో ప్రపంచంలోని బడాబడా దిగ్గజాలు, టెక్కీలు, పారిశ్రామిక వేత్తలంతా భారతదేశంలో మొదటగా హైదరాబాద్‌ను ఎంపిక చేసుకునే వారని, ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వ విధానాల వలన వారంతా వెనక్కి వెళ్లే ప్రమాదం పొంచి ఉందన్నారు. కాంగ్రెస్ పాలన వచ్చి ఏడాది కూడా పూర్తికాక ముందే రాష్ట్ర ప్రజలంతా ఎప్పుడెప్పుడు మళ్లీ ఎన్నికలు వస్తాయి, మళ్లీ కేసీఆర్‌ను సీఎంగా చేసుకుందామని ఎదిరి చూస్తున్నారన్నారు. అనంతరం రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జి కార్తిక్‌రెడ్డి మాట్లాడుతూ హామీలను అమలు చేయలేక, సంక్షేమాభివృద్దిని చేయలేక ప్రజల దృష్టిని మరల్చేందుకే "హైడ్రా" పేరుతో డ్రామాలాడుతున్నారని ఆరోపించారు. 30.వేల ఎకరాల చెరువుల స్థలం కబ్జాపాలైందని ప్రభుత్వం చెబుతుందని, దానిలో కనీసం 10.శాతం స్థలాన్ని ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకున్నా "హైడ్రా"ను అభినందనిస్తామన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ బలంగా ఉందని, కేవలం నాయకులే పార్టీలు మారారని, క్యాడర్ అంతా అలాగే ఉందన్నారు. కార్యకర్తలెవరూ అధైర్యపడవద్దని, మీకు పూర్తి అండగా నిలుస్తామని, అన్ని వేళలా అందుబాటులో ఉంటామని కార్తిక్‌రెడ్డి ధైర్యం చెప్పారు. అనంతరం సబితారెడ్డి మణికొండ మున్సిపల్ అధ్యక్షుడిగా సీతారం ధూళిపాళ్లకు నియామక పత్రంను అందజేసి, అభినందించారు. ఈ సమావేశంలో ధన్‌రాజ్, రూపారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాలు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక : రామక్రిష్ణ


కాకగూడ నల్లపోచమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న బోర్డు మెంబర్ రామక్రిష్ణ తదితరులు

**కంటోన్మెంట్,సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** అలయాలు మన సంస్కృతికి, ధర్మానికి ప్రతీకలని, అమ్మవారు అశీర్వచనాలు ఉంటే మనం ఎల్లప్పుడు భాగుంటామని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యుడు జె.రామక్రిష్ణ తెలిపారు. ఈ 5వ వార్డు కాకగూడలోని నల్లపోచమ్మ ఆలయంలో ఆదివారం నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బస్తీ పెద్దలు బిక్షపతి, శంకర్, బాలక్రిష్ణ, అర్చకులు హేమంత్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

**ప్రియాంక కాలనీలో పర్యటించిన ఆర్.కె. . . .**

మీట్ యువర్ మెంబర్ కార్యక్రమంలో భాగంగా కంటోన్మెంట్ బోర్డు మెంబర్ జె.రామక్రిష్ణ ఆదివారం 5వ వార్డు ప్రియాంక కాలనీలో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్థానికులు తన దృష్టికి తెచ్చిన సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు ఎసుబ్బయ్య, దినేశ్, హరిప్రసాద్, నిఖీల్, సుమన్‌లు పాల్గొన్నారు.

### వీరవనిత చాకలి ఐలమ్మ కూచిపూడి నృత్యరూపకం

**రవీంద్రభారతి, సెప్టెంబరు 8 ప్రభాతవార్త :** తెలంగాణ ఉద్యమ ధీశాలి, వీరవనిత చాకలి ఐలమ్మ జీవితాన్ని తొలిసారి కూచిపూడి నృత్యరూపకంగా ప్రదర్శించనున్నట్లు తెలంగాణ సంగీత నాటక అకాడమీ చైర్‌పర్సన్ డా. అలేఖ్య పుంజాల మీడియాకు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, తెలంగాణ సంగీత నాటక అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన ప్రతిష్టాత్మక జాతీయ కళావేదిక రవీంద్ర భారతి ప్రధాన మందిరం వేదిక కానున్నది. ఈ నెల 10 మంగళవారం రాత్రి 6.30 గంటల నుండి తెలంగాణ సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలు ప్రముఖ నాట్యగురువు, కళాతపస్వి డా. అలేఖ్య పుంజాల బృందంచే ఈ నృత్యరూపకం ప్రదర్శించనున్నారు. ఆధునిక సామాజిక పరిణామానికి, భూపోరాటానికి నాందిపలికిన మహిళ చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఈ ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు, ఐలమ్మ పాత్రను తానే పోషించనున్నట్లు అలేఖ్యపుంజాల తెలిపారు. ఈరోజే అకాలమరణం పొందిన సినీగేయ రచయిత డా. వడ్డేపల్లి కృష్ణ ఈ నృత్య రూపకాన్ని రచించగా వి.బి.ఎస్.మురళి బృందం సంగీతం అందించారు. చాకలి ఐలమ్మ నృత్యరూపకాన్ని తిలకించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తదితరులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తిగా నిలిచిన వీరనారీమణి ఐలమ్మ జీవితచరిత్ర తొలిసారిగా శాస్త్రీయ సంప్రదాయ కూచిపూడి నృత్యశైలిలో ప్రదర్శించనున్నట్లు అలేఖ్య విలేకరులకు వివరించారు. పెద్దయెత్తున కళాప్రియులు హాజరై నృత్యరూపకాన్ని దర్శించి ఐలమ్మకు నివాళులర్పించాలని ఆమె కోరారు.

### వీనులవిందు మల్లాది జానపద గమక విన్యాసం


సూరిబాబు జాను పద గమక విన్యాసంలో దృశ్యం

**రవీంద్రభారతి, సెప్టెంబరు 8 ప్రభాతవార్త :** ప్రముఖ నాదప్రభ సమర్పణలో ప్రఖ్యాత విద్వాన్ మల్లాది సూరిబాబు, మల్లాది సోదరులచే రవీంద్రభారతి ప్రదాన మందిరంలో రాత్రి పదం, జావళి, తరంగం, తిల్లానాలతో జాను పద గమక విన్యాసం హాజరైన అశేష సంగీతప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకులను మైమరపించి సంగీతలోకంలో విహరింపజేశాయి. విద్వాన్ మల్లాది సూరిబాబు గాత్రం నుండి జాలువారిన నాటరాగం, నాయారణతీర్థ వారి జయజయ స్వామి; అక్కరాలేని కాపురమాయె.... బాలగోపాలకృష్ణ తరంగం తదితర అంశాలను డా. ఎం.రవికుమార్, శ్రీరామప్రసాద్‌ల సహగాత్రంలో మల్లాది అరవింద్ కార్తీక్, శివానంద్ యశస్విల మృదంగ ద్వయం, సింధు రాగేశ్వరి వయోలిన వాద్యసహకారంతో అద్భుతంగా రక్తికట్టించి ప్రతిఒక్కరి ప్రశంసలందుకున్నారు.


నగరంలో జరిగిన ఓ ఫ్యాషన్ షోలో పాల్గొన్న మోడల్స్

## 8న రాష్ట్రంలో లోక్ అదాలత్

- తెలంగాణ స్టేట్ లోక్ అదాలత్ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ మెంబర్ కార్యదర్శి సిహెచ్.పంచాక్షరి

**చార్మినార్,సెప్టెంబరు 8 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో సెప్టెంబరు నెల 28వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను కేసులు పెండింగ్‌లో ఉన్న వారు అన్ని విధాల సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ స్టేట్ లోక్ అదాలత్ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ మెంబర్ కార్యదర్శి సిహెచ్.పంచాక్షరి తెలిపారు.రాష్ట్ర హైకోర్టు ఆవరణలో ఉన్న తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ ఆథారిటీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోర్టులలో పెండింగ్‌లలో ఉన్న కేసులను సామరస్య పరిష్కారానికి,సత్వర న్యాయం అందించటానికి సెప్టెంబరు నెల 28వ తేదీన తెలంగాణ రాష్ట్రంలోని అన్ని కోర్టులలో మూడవ జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించనున్నామని తెలిపారు.సివిల్ వివాదాలు,డబ్బులు,చెక్ బోన్స్, యాక్సిడెంట్, క్రిమినల్, భూతగాదాలకు సంబంధించిన వివాదాల కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చునని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరించుకోటం వల్ల వాజ్యం ముగుస్తుందని,వ్యతిరేకంగా తదుపరి వాజ్యం ఉండదని దీని ద్వారా డబ్బు సమయం ఆదా అవుతుందని ఆయన తెలియజేశారు.జూన్ నెల ఎనిమిదివ తేదీన దేశ వ్యాప్తంగా నిర్వహించిన రెండవ జాతీయ లోక్ అదాలత్‌లో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవల ప్రాధికార సంస్థ నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లా కోర్టులు ,హైకోర్టులో 10,35,035 కేసులు పరిష్కరించ బడ్డాయని ఆయన తెలిపారు.రెండవ జాతీయ లోక్ అదాలత్ లో దేశంలోనే తెలంగాణ లోక్ అదాలత్ కేసులను పరిష్కరించటంలో ప్రధమ స్థానంలో నిలిచిందని ఆయన తెలియజేశారు.పరిష్కరించిన కేసులలో లబ్దిదారులకు 750 కోట్ల రూపాయలు పరిహారంగా అందించారని,లోక్ అదాలత్‌లో మొత్తం 5,71,486 ప్రీ లిటిగేషన్ కేసులు, అదే విధంగా4,61,565 పెండింగ్ కేసులు పరిష్కరించటం జరిగిందని ఆయన తెలిపారు.సెప్టెంబరు నెల 28వ తేదీన తెలంగాణలో నిర్వహించనున్న మూడవ జాతీయ లోక్ అదాలత్‌ను కేసులకు సంబంధించిన వారు అన్ని విధాల సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ స్టేట్ లోక్ అదాలత్ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ మెంబర్ కార్యదర్శి సిహెచ్.పంచాక్షరి విజ్ఞప్తి చేశారు.

## అక్షర జ్ఞానంతోనే అసమానతలు మాయం : రామస్వామియాదవ్


అక్షరాస్యత దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు స్టడీమెటీరియల్ అందిస్తున్న ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త** అక్షర జ్ఞానంతోనే సమాజంలోని అసమానతలు తొలగిపోతాయని,విద్య వినయం,విజ్ఞానం, వినమ్రత,సంస్కారాన్ని మానవీయ విలువలను నేర్పుతుందని శేరిలింగంపల్లి మాజీఫ్లోర్‌లీడర్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కన్వీనర్ తాడిబోయిన రామస్వామియాదవ్ అన్నారు. అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చందానగర్ డివిజన్ పరిధిలోని తపస్వీ ఫౌండేషన్ ఆనాధ శరణాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన తాడిబోయిన రామస్వామియాదవ్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్,నోట్‌పుస్తకాలు,పెన్నులు, పెన్సిళ్లు,షార్ప్‌నర్లు, ఎరేజర్లు, ఎక్కాల పుస్తకాలు, పండ్లు,బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నందూరి వెంకటేశ్వరరాజు, జనార్ధన్,ఉమా చంద్రశేఖర్,జీవీ ధర్మసాగర్,జిల్ మల్లేశ్,ఆశ్రమ నిర్వాహకురాలు శాంతి తదితరులు పాల్గొన్నారు.

### కేరళ పేదలకు సహాయ సహకారాలు అందించడం అభినందనీయం : ఆదిత్య వర్మ



**కంటోన్మెంట్,సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** నాయర్ సర్వీసెస్ సొసైటీ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఆదివారం బోయిన్‌పల్లిలోని ఎం.ఎం.ఆర్.గార్డెన్‌లో 17వ ఓనం ఫెస్టివెల్ సెల్రబేషన్స్ ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కేరళ రాజకుటుంబికుడు ప్రిన్స్ ఆదిత్య వర్మ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో నాయర్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు కె.అప్పు కుట్టన్ నాయర్, కార్యదర్శి సురేశ్‌కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆదిత్య వర్మ మాట్లాడుతూ కేరళ ప్రాంతానికి చెందిన పేదలకు సహాయ సహకారాలు అందించడం అభినందనీయమన్నారు.

## నాచారం రాంసన్ పెయింట్స్‌గోదాంలో భారీ అగ్నిప్రమాదం

### -గంటల తరబడి ఎగిసిపడిన మంటలు....దట్టమైన పొగలు -భయాందోళనకు గురైన పరిసర కాలనీల ప్రజలు


పేయింట్స్ గోదాంలో ఎగిసిపడుతున్న మంటలు

**నాచారం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** హైదరాబాద్ నాచారం పారిశ్రామిక వాడలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. నాచారం పారిశ్రామిక వాడలో ఉండే రాంసన్ పెయింట్స్ కంపెనీకి చెందిన పేయింట్స్, కెమికల్స్, సాల్వెంట్స్ తధితర వస్తువులను నిలువ ఉంచే గోదాం ఉంది. శనివారం సాయంత్రం 4.30 గంటల ప్రాంతంలో అకస్మాత్తుగా గోదాంలో మంటలంటుకున్నాయి. ఆ సమయంలో వాచ్‌మన్ రాంమూర్తి ఒక్కడే ఉన్నారు. మంటలంటుకోవడంతో అతను గోదాం నుంచి బయటకు వచ్చి సంభందిత యాజమాన్యానికి సమాచారం అందించారు. స్థానికుల నుంచి ప్రమాదంపై సమాచారం అందుకున్న నాచారం పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకున్నారు. ఐదు ఫైరింజన్లతో పాటు డిఆర్‌ఎఫ్ సిబ్బంది మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమించారు. గోదాంలో ఉన్న పేయింట్స్ డబ్బాలు, కెమికల్స్,టర్పెంట్ ఆయిల్, కాలిడబ్బాలతో పాటు ప్లాస్టిక్ డబ్బాలు, సాల్వెంట్స్ కాలి బూడిదయ్యింది. మరో వైపు దట్టమైన పొగలు రావడంతో పక్కనే ఉన్న కాలనీ ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. వినాయక చవితి సెలవు దినం కావడంతో పరిశ్రమలో కార్మికులు ఎవరు లేరు. దీంతో ప్రాణ నష్టం తప్పింది. అయితే భారీ ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తోంది. ఘటనాస్థలానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పోరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు శాంతి సాయిజన్ శేఖర్‌తధితరులు పాల్గొని పరిస్థితిని తెలుసుకున్నారు.

**మంటలను అదుపులోకి తీసుకొచ్చాము....మల్కాజిగిరి ఏసీపి చక్రపాణి, నాచారం ఇన్స్‌పెక్టర్ రుద్వీర్ కుమార్**

భారి అగ్నిప్రమాదం జరిగిన గోదాంకు ఫైర్ సేఫ్టి ఉందాలేదా అనేది ఆరాతీస్తామని,లేకుంటే శాఖ పరమైన చర్యలు ఉంటాయని మల్కాజిగిరి ఏసీపి చక్రపాణి,ఇన్స్‌పెక్టర్ రుద్వీర్ కుమార్ పేర్కొన్నారు. తమకు 4.30 గంటలకు సమాచారం అందిందని వెంటనే సహాయ చర్యలు, అగ్నిమాక సిబ్బందికి సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. పెయింట్స్, సాల్వెంట్స్, కెమికల్స్ ఉండటంతో భారీగా మంటులు లేశాయని అయినా అదుపులోకి తీసుకు వచ్చేందుకు కృషి చేయడం జరిగిందన్నారు. యజమాని ఫిర్యాదు మేరకు ఈ కేసును ఎస్సై వెంకటయ్య దర్యాప్తు చేస్తున్నారు.

## సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో పూర్తిగా అవగాహన కల్పించాలి


సభలో ప్రసంగిస్తున్న వెంకటేశ్వర్లు. చిత్రంలో సత్యనారాయణగుప్తా, కృష్ణారెడ్డి తదితరులు

**సైఫాబాద్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త:** సమాచార హక్కు చట్టంపై ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పించవలసిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార హక్కు కమిషన్ మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డా.వర్రె వెంకటేశ్వర్లు చెప్పారు. సమాచార హక్కు చట్టం ప్రజలకు ఎంతో ముఖ్యమైనదని, కాని దీని గురించి ఇప్పటికి 95 శాతం మంది అధికారులకు సమగ్రంగా తెలియదని, అందువల్ల సమాచార హక్కు వికాస సమితి సభ్యులు ప్రజలకు సమాచార హక్కుపై విస్తృతంగా ప్రచారం చేయాలని, ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. సమాచార హక్కు వికాస సమితి 9వ రాష్ట్ర మహాసభ ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగింది. ఈ సభలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వికాస సమితి మహిళా, యువజన కమిటీలు వేసి ప్రజలకు ఈ చట్టంపై పూర్తిగా అవగాహన కల్పించాలని సూచించారు. ఇప్పటి వరకు వికాస సమితి రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న సేవలను ఆయన కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం అవినీతి నిర్మూలన కోసం చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. తాను కమిషనర్‌గా ఉన్నప్పుడు చేసిన సేవలను ఆయన ఈ సందర్బంగా గుర్తు చేశారు. సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు డా.యర్రమాద కృష్ణారెడ్డి, సమితి గౌరవ అధ్యక్షుడు డా.కాచం సత్యనారాయణగుప్తా మాట్లాడుతూ సమితి ఏర్పాటు చేసి 9 సంవత్సరాలు అయిందని, ఈ తొమ్మిదేళ్ళలో రాష్ట్ర వ్యాప్తంగా కమిటీలు వేసి సభ్యుల ద్వారా ప్రజలకు సమాచార హక్కు చట్టంపై విస్తృతంగా ప్రచారం చేస్తూ, ప్రజలకు కావాల్సిన సమాచారం అందించడంలో ఎంతో కృషి చేశామని వివరించారు. ఈ సభలో ఎం.డి.ఖలీల్, సర్వేశ్వర్‌రావు, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడికి ఎమ్మెల్యే పూజలు



**అత్తాపూర్ సెప్టెంబర్8,ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్దలతో వినాయకుడికి పూజలు నిర్వహించాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.ఆదివారం రాజేంద్రనగర్,మైలర్‌దేవ్‌పల్లి డివిజన్ పరిదిలోని పద్మశాలిపురం, బుద్వేల్‌లలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదలు తీసుకున్నారు.అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ....గణేష్ ఉత్సవాలను అందరూ ప్రశాంత వాతవరణంలో జరుపుకోవాలని ఎలాంటి అవంచానీయ సంఘటనలు జరగకుండా మండప నిర్వహకులు అధికారులకు సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**వరద ముంపు సమస్యలు తీర్చిన సబితారెడ్డికి మహిళలు సన్మానం**

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** ఈ సంవత్సరం భారీ వర్షాలు కురుస్తున్నా తమ ప్రాంతాల్లో వరద ముంపు సమస్యలు లేకపోవడంతో హర్షం వ్యక్తం చేసిన హైదరాబాద్ నగర శివార్లలోని అల్మాస్‌గూడ కాలనీలకు చెందిన పలువురు మహిళలు ముంపు సమస్యలను శాశ్వతంగా పరిష్కరించిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యేను సన్మానించారు. ఆదివారం వివిధ కాలనీల్లో పర్యటించిన ఎమ్మెల్యేకు పలు కాలనీల మహిళలు, సంక్షేమ సంఘాల వారు ఘన స్వాగతం పలికారు. చాలా సంవత్సరాల నుండి తాము వరద సమస్యలతో ఇబ్బందులు పడేవారమనీ అయితే సబితారెడ్డి కృషితో తమ ప్రాంతాల్లో ట్రంక్‌లైన్లు, నాలాలు, బాక్స్ డ్రెయిన్లు నిర్మాణం కావడంతో వల్ల ముంపు సమస్యలు తీరాయని వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మహిళలు సబితారెడ్డి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

### కాంగ్రెస్ పాలనలో పేదలకు సంతోషం లేదు : సబితా


లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పాలనలో పేద ప్రజల కళ్లల్లో ఆనందం లేకుండా పోయిందని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన లబ్ధిదారులకు ఆమె జిల్లెలగూడ ఆర్‌సిఐ రోడ్డులోని తన క్యాంపు కార్యాలయంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ఏ పథకం కూడా సక్రమంగా అమలు కావడం లేదని విమర్శించారు. క్రమంగా ప్రజల విశ్వాసాన్ని ప్రభుత్వం కోల్పోతున్నదని ఆమె తెలిపారు. ఈ ప్రభుత్వ పాలనలో పేదలకు సిఎంఆర్ఎఫ్ నిధులు సకాలంలో రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని ఆమె డిమాండ్ చేశారు.

### నూతన టిపిసిసి అధ్యక్షుడికి సన్మానం

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** టిపిసిసి నూతన అధ్యక్షునిగా నియమితులైన మహేష్‌కుమార్‌గౌడ్‌ను బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి గోవర్థన్‌రెడ్డి సన్మానించారు. పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి గౌడ్ నివాసానికి తరలివెళ్ళిన ఆయన అక్కడ నూతన అధ్యక్షుడిని కలిసి సన్మానించి పుష్పగుచ్చాన్నిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెత్తుల్ల ఆనంద్‌రెడ్డి, మర్రి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### బాలాపూర్ గణేష్ విగ్రహ దాతకు చెక్కు అందజేత

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణ, లడ్డూ వేలంలో సుప్రసిద్దమైన బాలాపూర్ గ్రామంలో ప్రధాన ఆకర్షణగా నిలిచి భక్తులను విశేషంగా ఆకట్టుకునే బొజ్జ గణపయ్య విగ్రహ దాత అయిన మల్లాపూర్ పిపిరెడ్డి వృద్ధాశ్రమ వ్యవస్థాపకుడు, బాలాపూర్ నివాసి పన్నాల పర్వతాల్‌రెడ్డి విగ్రహానికి సంబంధించిన విరాళం రూ.2.40 లక్షలను ఉత్సవ నిర్వాహకులకు అందజేశారు. తన కుమారులు పన్నాల వంశీరెడ్డి, కిరణ్‌రెడ్డిలతో కలిసి ఆయన విరాళం చెక్కును ఉత్సవ కమిటీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో వంగేటి లక్ష్మారెడ్డి, వంగేటి ప్రభాకర్‌రెడ్డి, కళ్లెం ఎల్లారెడ్డి, పన్నాల రాజేందర్‌రెడ్డి, సంరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, బబ్లూ, టేకుల సుధాకర్‌రెడ్డి, కళ్లెం విష్ణువర్థన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

### నాదర్‌గుల్‌లో తెలుగు ఫౌండేషన్ ప్రారంభం

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** హైదరాబాద్ నగర శివార్లలోని నాదర్‌గుల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన తెలుగు ఫౌండేషన్ ఆదివారం ప్రారంభమైంది. ఈ సందర్బంగా ముఖ్య అతిథిగా హాజరైన మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి, రాష్ట్ర పార్టీ కార్యవర్గ సభ్యుడు అందెల శ్రీరాములు యాదవ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించాలని సూచించారు. సమాజానికి ఉపయోగపడే విధంగా తెలుగు ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసినందుకు ఆయన నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యవర్గ సభ్యుడు, సింగిల్ విండో మాజీ ఛైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డి, నిమ్మల శ్రీకాంత్‌గౌడ్, రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి, చెవ్వ శ్రవణ్, గాజుల మధు, తోట ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఇంటి నుంచి బయటకు వెళ్లిన బాలుడు అదృశ్యం..

**కొంపల్లి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త** ఇంటి నుంచి బయటకు వెళ్లిన్లన 13ఏళ్ల కిరణ్ సాయి అదృశ్యమైన సంఘటన బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిని వివరాల ప్రకారం నిజాంపేట్ రాజీవ్ గృహకల్పలో నివాసం ఉంటున్న అప్పన్న, కృష్ణవేణిల కుమారుడు కారుకోల కిరణ్ సాయి (13) ఆదివారం ఉదయం 6:30 గంటలకు తల్లిదండ్రులు నిద్రిస్తూ ఉండగా ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఇంటికి రాలేదు. సాయంత్రం వరకు చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లేకపోయేసరికి ఆదివారం సాయంత్రం బాచుపల్లి పోలీస్ స్టేషన్‌లో బాలుడి తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. కిరణ్ సాయి 7వ తరగతి చదువుతున్నట్లు తెలిపారు. ఎత్తు 4.8, కలర్ తెలుపు, తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఆచూకి తెలిసిన వారు బాచుపల్లి పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇచ్చినచ తగిన పారితోషకం ఇవ్వబడునని బాచుపల్లి ఇన్స్‌పెక్టర్ జె.ఉపేందర్ రావు, సబ్ ఇన్స్‌పెక్టర్ కె.శ్రీనివాస్ తెలిపారు.

### వినాయకుడి చేతిలో లడ్డూను ఎత్తుకెళ్లిన దొంగ..

**కొంపల్లి సెప్టెంబర్ 8, ప్రభాతవార్త** వినాయక చవితి వచ్చిందంటే చాలు పలు రకాల ఆకృతుల్లో గణపతి విగ్రహాలను ఏర్పాటు చేస్తుంటారు. తమ వినాయకుడే స్పెషల్ అట్రాక్షన్‌గా ఉండాలని, తమ డిజైన్ బాగుందని అనిపించుకోవాలని యువత ప్లాన్ చేస్తారు. గణేష్ చతుర్థిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన బొజ్జ గణపయ్య విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన లడ్డూ చోరీ కావడం హాట్ టాపిక్‌గా మారింది. ప్రతి ఏడాది గణేషుల వద్ద లడ్డూలు ఏదో ఓ చోట చోరీ కావడం వింటూనే ఉన్నాం.. తాజాగా అలాంటి ఘటన హైదరాబాద్ పరిధిలో జరిగింది. హైదరాబాద్ బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధి ప్రగతి నగర్ శ్రీనివాస్ కాలనీ శ్రీధ అపార్ట్‌మెంట్‌లో గణేష్ మండపం ఏర్పాటు చేశారు. వినాయక చవితి సందర్భంగా స్థానిక అపార్ట్‌మెంట్ అసోసియేషన్ శనివారం గణేష్ విగ్రహం పెట్టారు. ప్రతి ఏడాదిలాగానే గణేసన నవరాత్రులను ఘనంగా నిర్వహించాలని ప్లాన్ చేశారు. అసోసియేషన్ మెంబర్స్ గణేష్ విగ్రహం వద్ద లడ్డూ పెట్టారు. అయితే ఆదివారం తెల్లవారుజామున లేచి చూసి అపార్ట్‌మెంట్ వాసులు కంగుతిన్నారు. ఎంతో భక్తితో బొజ్జ గణపయ్య చేతిలో ఏర్పాటు చేసిన పెద్ద లడ్డూ కనిపించలేదు. శనివారం రాత్రి అందరూ నిద్రించాక, అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తి అపార్ట్‌మెంట్‌లోకి ప్రవేశించాడు. తమ లడ్డూ చోరీ అయిందని, అసోసియేషన్ వారు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. పోలీసులు సీసీటీవీ ఫుటేజీ పరిశీలించారు. నిందితుడిని పట్టుకుని బుద్ధి చెబుతామన్నారు.



## మట్టి వినాయకులను పూజిద్దాం

### పర్యావరణాన్ని కాపాడుకుందాం

### బిజెవైఎం మండల అధ్యక్షుడు పాలాది శ్రీనివాస్

**కేశంపేట, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** మారుతున్న కాలానికి అనుగుణంగా పర్యావరణాన్ని కాపాడుకోవడం మన అందరిబాధ్యతని అందుకు మట్టితో చేసిన మహాగణపతి విగ్రహాలను మాత్రమే ఏర్పాటు చేసి పూజించాలని మన వంతుగా సమాజానికి ఎంతో కొంత మేలు చేసిన వారమవుతామని కేశంపేట బిజెవైఎం మండల అధ్యక్షుడు పాలాది శ్రీనివాస్ అన్నారు. శనివారం వినాయక చవితి సందర్భంగా మండల ప్రజల కు వినాయక చవితి శుకాంక్షలు తెలిపారు. అనంతరం కొత్తపేట గ్రామంలో ఉచితంగా మట్టితో చేసిన వినాయక విగ్రహాలను పలు యువజన సంఘ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చుక్క రాజు తట్టేపల్లి నరసింహ పుట్నాల శ్రీను దాన గళ్ల మహేష్ ప్యారాసాని సాయి, పుట్నాల శేఖర్ కోడిగంటి పెంటయ్య కమ్మరి పరశు రాములు ప్రభులింగం మరియు యుజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ



**కేశంపేట, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుమార్‌గౌడ్ నర్సింహాగౌడ్‌ల తల్లి దశదిన కర్మ కార్యక్రమం ఆదివారం కొత్తపేట గ్రామంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి హాజరయ్యారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు. కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అన్ని విధాల ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మీనారయణ గౌడ్ కొత్తపేట తాజా మాజీ సర్పంచ్ కామ్లేకార్ నవీన్ కుమార్ నాయకులు జగన్‌రెడ్డి నరేష్ యాదవ్ విజయ్ రమేష్ చుక్క శ్రీను సురేష్‌గౌడ్ చక్కరి బాలయ్య పండరి గౌడ్ చక్కరి బాలయ్య పండరి గౌడ్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లికి పూజలు చేసిన ఎమ్మెల్యే



**కేశంపేట, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి పోమల్‌పల్లి గ్రామాల రెవెన్యూ పరిధిలోఉన్న పెద్ద చెరువు చాల సంవత్సరాల తర్వాత మత్తడి పారుతుంది. గత మూడు రోజుల నుంచి కురిసిన భారీ వర్షాలకు పెద్ద చెరువు మత్తడి పారాడాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదివారం ఇరు గ్రామాల ప్రజలతో కలిసి మత్తడి పారుతున్న ప్రదేశాన్ని సందర్శించారు. అనంతరం గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీష్, మండల అధ్యక్షుడు గూడ వీరేష్ పల్లె ఆనంద్ కుమార్,కొండారెడ్డిపల్లి తాజామాజీ సర్పంచ్ స్వాతి బాలిశ్వర్, పోమాల్‌పల్లి తాజామాజీ సర్పంచ్ కృష్ణయ్య యాదవ్ తాజా మాజీ డిప్యూటీ సర్పంచ్ అనుమగల రమేష్ శివసురేష్‌రెడ్డి కరుణాకర్‌రెడ్డి భాస్కర్ గౌడ్ శ్రీధర్‌రెడ్డి భాస్కర్‌గౌడ్ శివకుమార్ జర్పుల లింగం పాల్గొనా న్నరు.

## దేవునిగుడి తండాలో తీజ్ వేడుకలు



**కేశంపేట, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని దేవునిగుడి తండాలో ఆదివారం నిర్వహించిన తీజ్‌వేడుకలకు ఎమ్మెల్సీ వనీణ్‌కుమార్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సంస్కృతి సాంప్రదాయాన్ని చాటిచెప్పే అతి ముఖ్యమైన పెద్ద పండుగ తీజ్ పండుగని దీనిని ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఇది మొలకలకు పూజ చేసే గిరిజన సాంప్రదాయాన్ని చాటి చెప్పే గొప్ప పండుగని ఎమ్మెల్యే నవీన్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీరానాయణ కొత్తపేట మాజీ సర్పంచ్ నవీన్ ఇప్పలపల్లి మాజీ సర్పంచ్ ఆంజనేయులు భూపాల్‌రెడ్డి బద్రి నాయక్ రామస్వామి శ్రీరాములు శ్రీను రాజు శంకర్ నాయక్ పాల్గొన్నారు.

## నేడు ఉదయం విద్యుత్తు సరఫరాలో అంతరాయం

**కోట్‌పల్లి, సెప్టెంబరు 07,ప్రభాతవార్త;** నేడు ఆదివారం నాడు ఉదయం 10, గంటల నుంచి మధ్యాహ్నం 2,30, వరకు 220/132/33, కేవి తాండూర్ ట్రాన్స్‌కో ఉప కేంద్రంలో మరమ్మత్తులు ఉన్నందున తాండూర్ మండలంలోని గౌతపూర్, కోటబసుపల్లి, కరణ్‌కోట్, బషీరాబాద్, పెద్దెముల్ మండలం, కోట్‌పల్లి మండలం మరియు బార్వాద్, సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని గ్రామాలకు విద్యుత్తు నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్తు వినియోగదారులు విద్యుత్తు అధికారులకు సహకరించాలని వారు పేర్కొన్నారు,

## భూమి తగాదాలలో వ్యక్తిపై దాడి.. కేసు నమోదు

**కోట్‌పల్లి, సెప్టెంబరు 07,ప్రభాతవార్త;** భూమి తగాదాల విషయంలో ఒక వ్యక్తిపై దాడి చేసిన సంఘటన కోట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం నాడు రాత్రి 11, గంటలకు చోటు చేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి.కోట్‌పల్లి మండల పరిధిలోని బుగ్గాపూరం గ్రామానికి చెందిన పుట్టి శ్రీహరి తండ్రి చంద్రయ్య వయస్సు 21, గ్రామంలో వినాయక మండపం దగ్గర కూర్చుని ఉండగా అదే గ్రామానికి చెందిన పుట్టి అంజయ్య అనే వ్యక్తి భూమి తగాదాలు విషయంలో మనసులో పెట్టుకొని కమ్మ కత్తితో శ్రీహరిపై దాడి చేయడంతో తలకు తీవ్ర గాయం తలకు రక్తస్రావం కావడంతో వెంటనే స్థానికులు చిక్సిత నిమిత్తం కోసం తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని శ్రీహరి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై స్రవంతి పేర్కొన్నారు,



ప్రత్యేక పూజలు చేస్తున్న కౌన్సిలర్ హేమదేవేందర్‌ముదిరాజ్



వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దంపతులు



గోల్డ్‌ఫేస్ కాలనీలో పూజల్లో పాల్గొన్న యువకులు



గొల్లగూడెంలో 61 కిలోల లడ్డు ప్రసాదంతో భక్తులు

# ఘనంగా వినాయక చవితి వేడుకలు

## వాడవాడలా కొలువుదీరిన గణపయ్యలు

**కొత్తూర్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** వినాయక చవితి సందర్భంగా భవానీ నగర్ కాలనీలో కౌన్సిలర్ వీరమోని హేమదేవేందర్‌ముదిరాజ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం వినాయక చవితి పర్వదినం సందర్భంగా కొత్తూర్ పురపాలికలోని భవానినగర్ కాలనీలో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపంలో కౌన్సిలర్ వీరమోని హేమదేవేందర్‌ముదిరాజ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవేందర్‌ముదిరాజ్ మాట్లాడుతూ....వినాయక చవితి పండుగ పర్వదినం సందర్భంగా కొత్తూర్ మున్సిపల్, మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. వినాయక చవితి, హిందూ ధర్మంలో అత్యంత ప్రాముఖ్యమైన పండుగల్లో ఒకటి అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధ్యానత ఇవ్వాలని, ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరు ప్లాస్టర్ గణపతి పెట్టకుండా మట్టి విగ్రహాలను ప్రతిష్టించుకోవాలన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ సురేష్, ఎల్ఐసీ శేఖర్, అనిల్, గోపాల్, యూత్ సభ్యులు వీరమోని నరసింహముదిరాజ్, ఎం. శ్రీను, వినయ్‌చారి, శివగౌడ్,ఇమ్రాన్, అవినాష్, అఖిలేష్ గౌడ్, నాని, వి.రఘు, కాలనీవాసులు ఉన్నారు.

### షాబాద్‌లో..

**షాబాద్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** వినాయక చవితి నవరాత్రుల్లో భాగంగా షాబాద్ మండలంలో వాడవాడలో గణనాథులకు ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. విఘ్నలు తొలగించాలంటూ షాబాద్, తాళ్లపల్లి, ముద్దెంగూడ, బొబ్బిలిగామ, గొళ్లూర్‌గూడ, కొమరబండ, హైతాబాద్, బోడంపహాడ్, మన్మర్రి, సర్దార్‌నగర్, సంకేపల్లిగూడ, మల్లారెడ్డిగూడ, నాగర్‌కుంట, తిర్మలాపూర్, సంకేపల్లిగూడ తదితర గ్రామాల్లోని గ్రామస్థులు, యువకులు శనివారం అంగరంగా వైభవంగా పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ప్రజలు పాల్గొన్నారు.

### బొంరాస్‌పేట్‌లో..

**బొంరాస్‌పేట్, సెప్టెంబర్8,ప్రభాతవార్త :** వినాయక చవితి సందర్భంగా బొంరాస్‌పేట్, దుద్యాల్ మండలల్లో వినాయకుడి విగ్రహలను మండపాలలో ఏర్పాటు చేసి చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు పండితులు తీర్థప్రసాదాలను అందించారు. వివిధ గ్రామాల గ్రామపెద్దలు, యువకులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గోన్నారు.

### గొల్లగూడెం వినాయకుడికి లడ్డూ 61 కిల్లోలు

**యాచారం సెప్టెంబరు8,ప్రభాతవార్త :** వినూత్న గణనాథులకు ఆయా గ్రామాలలో ప్రత్యేకతలు సంచరించుకుంటున్నాయి.యాచారం మండల పరిధిలోని తాడిపల్లి అనుబంధ గ్రామమైన గొల్లగూడెంలో శ్రీ సిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో 61 కిలల లడ్డూ ప్రసాదం ఏర్పాటు చేసి ప్రత్యేకత చాటుకున్నారు. గ్రామానికి చెందిన జనగా కాశ్మీర్ తన భక్తిని లడ్డు ప్రసాదం ద్వారా చాటుకున్నారు. అదేవిధంగా ఉత్సవ ఏర్పాట్ల కోసం నూతన కమిటీని ఏర్పాటు చేశారు.యూత్ గౌరవ అధ్యక్షుడిగా యాచారం మల్లేష్,అధ్యక్షుడిగా పోలమోని శివ, కార్యదర్శిగా మండలి జంగయ్య,ఉపాధ్యక్షుడుగా నీలం యాదగిరి,సహాయ కార్యదర్శిగా చిర్ర సురేష్,కోశాధికారిగా జేనీగాల మస్తాన్ అధికార ప్రతినిధిగా ముప్పిడి సురేష్,సలహాదారులుగా ముప్పిడి చిరంజీవి బైకని పాండు ,భాషా కట్టెల శ్రీధర్‌ను నియమించారు.జెనిగా కాశ్మిర్ వినాయకుడికి 67 కేజీల లడ్డును బహుకరించిన సందర్భంగా భారీ ఎత్తున డప్పులతో యువకులు ఆటలు కేరింతలతో విగ్రహాని గ్రామపంచాయతీ నుండి ఊరేగించి మండపంలో నిలబెట్టి తొలి పూజలు అందించారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు ,గ్రామస్తులు ,పాల్గొన్నారు.

### మాల్ వినాయక చవితి నవరాత్రులలో..

**యాచారం సెప్టెంబర్8,ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని మాల్ గ్రామ పంచాయతీలో గల మాల్ మార్కెట్‌లోని విగ్నేశ్వర యూత్ అసోసియేషన్ మండపాన్ని ఇబ్రహీంపట్నం ఏసీపి రాజు,యాచారం సిఐ శంకర్ కుమార్,యాచారం ఎస్ఐ మధు,మాడ్గుల సిఐ సురేష్ సందర్శించారు. యువకులకు పలు సూచనలు చేస్తూ భక్తిశ్రద్ధలతో పూజ కార్యక్రమాలు నిర్వహించుకోవాలని భక్తి గీతాలు పెట్టుకోవాలని భజనలు చేయాలని సూచించారు. సినిమా పాటలు పెట్టవద్దు అన్ని పేర్కొన్నారు. కార్యక్రమంలో యాచారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్, జర్నలిస్టులు విజయ్,బట్టు లింగం, మాజీ ఉప సర్పంచ్ బండారు శేఖర్ కోమటీశెట్టి,ప్రవీణ్ ,డేరంగుల రమేష్,చెలిమల బాలకృష్ణ,ఎలుగపల్లి రాజు,జకర్త రవి,నీలం చక్రపాణి,బట్టు సత్యనారాయణ, సొప్పరి రాములు, మెట్టు సురేష్, పోలమోని లింగం నాంపల్లి శ్రీనివాస్, మెట్టు నరేష్ ,వరికుప్పల శివ, రాము రావుల,రమేష్,కానమోని రమేష్,సన్నీ, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

### కడ్తాల్‌లో..

**కడ్తాల్, సెప్టెంబరు 08 ప్రభాతవార్త :** వినాయక చవితి పండగ పర్వదినాన్ని పురస్కరించుకుని కడ్తాల్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో వినాయక చవితిపండగను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పండగ సందర్భంగా మండపాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. విద్యుత్ వెలుగులు, మామిడి తోరణాలతో నిర్వాహకులు చూడ ముచ్చటగా అలంకరించారు. శనివారం మైసిగండి గ్రామంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయకుడికి టిపిసిసి సభ్యులు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, దుద్యానాయక్, మాజీ సర్పంచ్ తులసిరామ్‌నాయక్, శేఖర్‌గౌడ్, జోహేల్‌లాల్, ఉత్సవ కమిటి ఛైర్మన్ హీరాసింగ్, యువజన సంఘం సభ్యులు, మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. హర్యానాయక్, రామవత్ పత్య, లక్ష్మణ్, అమ్రునాయక్, యాదగిరి, రెడ్యానాయక్, వినోద్‌నాయక్, రాందాస్ నాయక్, దశరథ్, శివ, ప్రవీణ్, సత్య, రాము, కిషన్, శంకర్, నరెందర్, గోపాల్, ఉత్సవ కమిటి సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



మైసిగండిలో గణపయ్యకు పూజల దృశ్యం



కొందుర్గులో గణనాథుడికి పూజలు చేస్తున్న గ్రామస్థులు



రావిర్యాల గ్రామంలో గణనాతుని వద్ద పూజలు చేస్తున్న యువకులు



మంబాపూర్‌లో విఘ్నేశ్వరుడికి పూజలు నిర్వహిస్తున్న ఎస్.నారాయన్‌రెడ్డి

### జిల్లెడు చౌదరిగూడలో..

**జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 08,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం వినాయ చవితి పండుగను ఎంతో ఘనంగ, భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామాలలోని ఆయా కాలనీలలో వినయక విగ్రహాలను ప్రతిష్టించారు. ప్రత్యేక పూజలు చేసి స్వామివానికి మొ క్కులు చెల్లించుకున్నారు. గ్రామాలు సుభిక్షంగ ఉండాలని గ్రామ పెద్దలు గణనాతున్ని వేడుకున్నారు. వర్షాలు కురిసి పాడి పంటలు బాగుండాలని మొక్కుకున్నారు. ఈ కార్య క్రమంలో ఆయా గ్రామాలు మాజి ప్రజా ప్రతినిధులు, నాయులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

### కొందుర్గులో..

**కొందుర్గు, సెప్టెంబర్ 8, (ప్రభాతవార్త) :** వినాయక చవితి పండుగను పురస్కరించుకొని మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోని వాడ వాడల ఏర్పాటు చేసిన మండపాలల్లో భక్తిశ్రద్దలతో గణనాథులను ప్రతిష్టించారు. శనివారం నాడు వినాయక చవితి సందర్భంగా అన్ని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచి ఉపవాస దీక్షలతో ఉన్న దంపతులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాలల్లో గణనాథులను ప్రతిష్టించారు. గత నాలుగు రోజులుగా ఉత్సహ కమిటీ వారు పోటాపోటీగా మండపాలను రంగురంగుల విద్యుత్‌ద్వీపాలను, తోరణాలతో ముస్తాబు చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు వివిధ పార్టీల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఆర్ఆర్ఎస్, విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్, యువజన సంఘాల సభ్యులు, ఉత్సహా కమిటీ సభ్యులు, యువకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### పెద్దేముల్‌లో..

**పెద్దేముల్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** గణనాథుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోటపల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి అన్నారు. ఆదివారం పెద్దేముల్ మండలం మంబాపూర్‌లో విఘ్నేశ్వరుడికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.నారా యన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరు అష్టైశ్వరాలతో, సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. సకల విఘ్నాలను తొలగించే దేవుడిగా దేవతలందరితో తొలి పూజలు అందుకునే విఘ్నేశ్వరుడిగా గణాలన్నింటికి అధిపతి గణపతిగా గణనాథుడిని కొలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ యంపిటిసి యాలటి శ్రీనివాస్, యాదవసంఘం సభ్యులు బల్ల పెంటప్ప, కుర్వ రాజు, కుర్వ శేఖర్, కుర్వ మల్లేష్, కుర్వ నర్సింహ, శ్రీశైలం, బల్ల అనిల్, బొంకురు మల్లేష్, గొబ్బురు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### వివేకానందయూత్ గణనాధుని సన్నిధిలో..

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఇడబ్ల్యుఎస్‌కాలనీలోని స్వామి వివేకానంద యూత్ గణనాధుని సన్నిధానంలో ఆదివారం భక్తులకు అన్నదానం చేశారు. కమ్యూనిటీహాలు ఆవరణలో యూత్ సభ్యుల ఆధ్వర్యంలో విఘ్నేశ్వరస్వామిని ఘనంగా ప్రతిష్టించారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండో రోజు ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్-జనచైతన్యసేవా సమితి వ్యవస్థాపకులు అబ్బసాని యాదగిరియాదవ్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు. పరిసర కాలనీ నుంచి పెద్దసంఖ్యలో ప్రజలు విచ్చేసి అన్నప్రసాదాన్ని స్వీకరించగా యూత్ సభ్యులు అన్నం వడ్డించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, ఇన్‌స్పెక్టర్ ఎస్ఐ సైదులు విచ్చేసి గణపతిని దర్శించుకొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మున్సిపల్ కౌన్సిలర్లు షేక్‌జహంగీర్, బర్ల శశికళ దేవేందర్, కదుపొల్ల మల్లేశ్, బేతాల నర్సింగ్‌రావు, కుతాడి రవీందర్, మాజీ ప్రజాప్రతిధులు, నాయకులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

### ఆమనగల్లులో..

**ఆమనగల్లు, సెప్టెంబర్08, ప్రభాతవార్త:** వినాయక చవితి పండగను ప్రజలు అత్యంత ఘనంగా జరుపుకున్నారు. కుటుంబసభ్యులతో కలిసి గణనాథున్ని కొలిచి వ్రతాలు, నోములతో మొక్కులు తీర్చుకున్నారు. ప్రత్యేక వంటకాలతో నైవేద్యాలు సమర్పించి గణపతిని వేడుకున్నారు. పట్టణంతోపాటు అన్ని గ్రామాల్లో గణపతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. గణేశ్ ఉత్సవాల ప్రారంభంతో వాడవాడలో ఆధ్యాత్మికశోభ సంతరించుకుంది. చూడముచ్చటగా మండపాలను తీర్చిదిద్ది ఆకట్టుకున్నారు. గణపతి ప్రత్యేక గీతాలతో అన్ని ప్రాంతాలు హోరెత్తుతున్నాయి. చిన్న పెద్ద తేడా లేకుండా భక్తులు ఉత్సాహంగా నవరాత్రి ఉత్సవాలలో పాల్గొంటున్నారు. కాగా వెంకటేశ్వర కాలనీలోని గణపతి విగ్రహం వద్ద గుర్రం శ్రీశైలం జ్ఞాపకార్థం కుటుంబసభ్యులు గుర్రం సురేష్, గుర్రం సునీల్‌కుమార్, గుర్రం సుధీర్‌కుమార్‌లు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బావండ్ల తరుణ్, రంగరాజ కిరణ్, మస్న శ్రీను, పల్లెర్ల కాశీ, సిరందాస్ జగదీష్, సిరండదాస్ నగేశ్ తదితరులు పాల్గొన్నారు.



ఆమనగల్లులో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం



శ్రీనివాస కాలనీలో పూజలందుకుంటున్న గణనాథుడు



అన్నదానం చేస్తున్న మాజీ సర్పంచ్ యాదగిరియాదవ్, పాల్గొన్న ఛైర్‌పర్సన్ పావని జంగయ్య



మల్ గణేష్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎసిపి,సిఐ,తదితరులు

## బాట బాగుకోసం.. అంజయ్య యాదవ్ సహకారం

### అయ్యవారిపల్లి - చించోడ్ గ్రామాల మధ్య నక్షబాట ఆధునీకరణ

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 08) :** గ్రామాల మధ్య మెరుగైన రవాణా వ్యవస్థ ఉండాలనే ఉద్దేశంతో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సహకారంతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బాటను చదును చేసి గ్రామాల ప్రజల మెప్పును పొందారు. ఫరూఖ్‌నగర్ మండలం అయ్యవారిపల్లి , భీమారం గ్రామాల మధ్య చెరువు మీదుగా ఉన్న నక్షబాటను ఇరు గ్రామాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సహకారంతో చదును చేసి ఆధునీకరించారు. ఆదివారం రోజు జేసీబీ సహాయంతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న మ్ము చెట్లను, ముళ్ల పొదలను తొలగించి, నల్ల మట్టిని వేసి చదును చేసి వాహనాల రాకపోకలకు అనువుగా బాటను బాగు చేశారు. అధికారంలో లేనప్పటికీ ప్రజలకు మంచి చేయాలనే ఆలోచనతో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముందుకు రావడం సంతోషకరమని ఇరు గ్రామాల ప్రజలు వారిని కొనియాడారు. గత కొన్ని రోజులుగా ఇరు గ్రామాల మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని, ముఖ్యంగా పొలాల వద్దకు వెళ్లే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రజల సమస్యను గుర్తించి రోడ్డును బాటు చేయడం హర్షించదగ్గ విషయమని రైతులు సంతోషం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్య ఆదవ్ సేవలు మరువలేనివని అభిప్రాయపడ్డారు. ఫరూఖ్‌నగర్ మండల బీఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి భీమారం వీరేష్, అయ్యవారిపల్లి మాజీ సర్పంచ్ లక్ష్మీ రమేష్, గ్రామ అధ్యక్షుడు శివ మాజీ ఎమ్మెల్యే సహకారంతో రోడ్డును బాగు చేయడంలో ప్రధాన పాత్ర పోషించారని గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు.



రోడ్డును చదును చేయిస్తున్న మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకులు

## టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్‌కు శుభాకాంక్షలు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 07) :** తెలంగాణ టీపీసీసీ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన మహేష్ కుమార్ గౌడ్‌ను షాద్‌గనర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కలుసు కొని శుభాకాం క్షలు తెలిపారు. రాజకీ యంగా ఎంతో అభివృద్ధిన ఉన్నతి సాధించాలని ఈ సంద ర్భంగా ఆయన ఆకాం క్షించారు. అనంతరం మహేష్ గౌడ్‌ను శాలువా, పుష్పగు చ్ఛంతో ఘనంగా సన్మానిం చారు. ఎమ్మెల్యేతో నాయకులు కొమ్ముకృష్ణ, కు మారస్వామి గౌడ్, దంగు శ్రీను, ఎర్రగారి రమేష్ తది తరులు ఉన్నారు.



మహేష్ కుమార్ గౌడ్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## నవోదయ ప్రవేశ పరీక్షలకు ఉచిత శిక్షణ

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 27 సంవత్సరాల విశేష శిక్షణ అను భవం ఉన్న ప్రతిష్టాత్మకమైన కోచింగ్ సెంటర్ శ్రీనివాస రామా నుజన్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో తాండూరులో ఆదివారం మరియు సెలవు దినాల్లో ఉదయం 9:30 నుండి 12 గంటల వరకు ఉచిత నవోదయ కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని ఆసక్తి గల విద్యార్థులు ఫోన్ : 9949 272300,9618534877 నెంబర్ల సంప్రదించగల రని డైరెక్టర్ ఇందిరా ముదిరాజ్ ఓ ప్రకటనలో తెలిపారు.

## వర్షానికి కూలిన ఇల్లు

**జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 08,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరి గూడ మండలంలోని వీరన్నపేట గ్రామంలో శనివారం రాత్రి కురిసిన వర్షానికి ఇళ్ల కూలిపోయింది. గ్రామానికి చెందిన దొర్థల రాములు ఇళ్ల కూలీపోనట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించి తమను ఆదుకో వాలని రాములు కోరారు.



ఆర్‌కే శివాజీ యూత్ గణేశుని పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తదితరులు

## ఘనంగా వినాయక పూజలు

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలంలో వినాయకచవితి పర్వదినాన్ని ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాలలో విఘ్నేశ్వరస్వామిని అర్చకుల మంత్రోచ్చారణాల మధ్య ప్రతిష్టించారు. ఈసందర్భంగా పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో యువజన, కాలనీ, కుల సంఘాల ఆధ్వర్యంలో గణనాథున్ని ప్రతిష్టించి పూజలు చేశారు. ఈకార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాసుగౌడ్, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, బండారి అంజనేయులుగౌడ్, కొమ్మిడి అనురాధ రాఘవరెడ్డి, బేతాల నర్సింగ్‌రావు, మాజీ వైఎస్ ఎంపిపి ఎదుగని క్రిష్ణమూర్తి, మాజీ ఎంపిటిసిలు చిల్కూరి గోపాల్‌రెడ్డి, మంకం రవి, కొత్త చందర్‌గౌడ్, మాజీ సర్పంచ్ వేముల సంజీవగౌడ్, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, సహకార సంఘం మాజీ చైర్మన్లు సార శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న సిఐటియు నాయకులు

## కార్మికుల సమస్యలపైన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మొండివైఖరి విడాలి

**యాచారం సెప్టెంబరు8,ప్రభాతవార్త :** తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) యాచారం మండలంలో సమావేశం నిర్వహించారు. నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మొండివైఖరి విడనాడాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు డిమాండ్ చేశారు. వెల్ఫేర్ బోర్డు నిధులను కార్మికుల కోసమే ఖర్చు చేయాలని వారి సంక్షేమ కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించాలని వలస కార్మికులు ఎక్కువ అవ్వడంతో తెలంగాణ కార్మికులకు పనులు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. 1996 చట్ట ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 25 లక్షల మంది కార్మికులు ఉండగా, అందులో 10 లక్షల మంది మాత్రమే వెల్ఫేర్ బోర్డు స్కీంలో రిజిస్టర్ అయి ఉన్నారు. ఇంకా 15 లక్షల మంది కార్మికులు నమోదు కాలేదని వెంటనే ప్రభుత్వ అధికారులు పనుల దగ్గరికి వెళ్లి నమోదు చేసుకోవాల్సిన అవసరం ఉందని ప్రమాదవశాత్తు చనిపోయిన కార్మికులకు 10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని సాధారణ మరణ కార్మికులకు రెండు లక్షల రూపాయలు ఇవ్వాలని కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాలు ప్రతి నిర్మాణ కార్మికుడికి పింఛన్ ఇండ్లు ఇంటి స్థలం వ్యక్తిగత లోను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలన్నిటిపైన ఈనెల 16న రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ధర్నాకు పిలుపునివ్వడం జరిగిందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరికి నిరసనగా ఈనెల 23న చలో లేబర్ కమిషనర్ ఆఫీసు ధర్నాకు అందరూ రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో సిఐటి మండల కన్వీనర్ చంద్ర నాయక్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల నాయకులు మచ్చ జంగయ్య, బాలరాజు గోపాల్, మూ లీ జంగయ్య, సత్తయ్య, నరసింహ, సుదర్శన్ దేవేందర్, బీమ్లా మహేష్, జాంగిర్ శ్రీశైలం, దాసు, రమేష్, రామచంద్రి ,దేవయ్య పాల్గొన్నారు.

## వివేకానంద విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమిపూజ



పూడూరు మండలం కంకల్ గ్రామంలో స్వామి వివేకానంద విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమిపూజ చేస్తున్న నాయకులు

**పూడూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** స్వామి వివేకానంద ఆశయసాధనకు ప్రతిఒక్కరు కృషిచేయాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం పూడూరు మండలం పరిధిలోని కంకల్ గ్రామ పంచాయతీ ఆవరణలో వీరబద్రేశ్వరస్వామి యూత్ అసోషియేషన్ అద్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహప్రతిష్ఠాపనకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేధావి స్వామి వివేకానంద చేసిన సేవలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, గ్రామ పెద్దలు, యువజన సంఘసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా ఉంటున్న బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి



భాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**పెద్దేముల్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** పేదలకు నిరంతరం అండగా ఉంటు ఏదైన జరిగితే ముందుండి ఆదుకునే గొప్ప మనసున్న వ్యక్తి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఆర్‌బిఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి అని పలువురు కొనియాడారు. పెద్దేముల్ మండలం హన్మాపూర్ గ్రామానికి చెందిన బక్కని పార్వతప్ప మృతిచెందడంతో విషయం తెలుసుకున్న శ్రీనివాస్‌రెడ్డి తమ టీం ద్వారా పార్వతప్ప కుటుంబానికి రూ.3 వేలు ఆర్థిక సహాయం ఆదివారం అందజేశారు. దీంతో భాధిత కుటుంబ సభ్యులు నాగమ్మ, చంద్రమౌళి, గ్రామానికి చెందిన లొంక రాములు, పి.శ్రీనివాస్, బక్కని విజయ్, బక్కని సంజీవ్ తదితరులు శ్రీనివాస్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. భాదిత కుటుంబానికి బివిజి ట్రస్ట్ చైర్మెన్ డాక్టర్ సంపత్‌కుమార్ రూ.3 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

## నాసిరకం బియ్యం మాకొద్దు-నిరసన తెలిపిన గ్రామస్థులు



రాంపూర్‌లో నాసిరకం బియ్యం మాకొద్దంటూ రేషన్ దుకాణం ముందు నిరసన తెలుపుతున్న గ్రామస్థులు

**అల్లాదుర్గం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** ప్రభుత్వం పంపిణి చేస్తున్న రేషన్ బియ్యం నాసిరకంగా ఉండటంతో ఈ బియ్యం మాకొద్దంటూ మండలంలోని రాంపూర్ గ్రామస్థులు నిరసనకు దిగారు. ఆదివారం గ్రామంలో రేషన్ బియ్యం సరఫరా చేస్తుండటంతో గ్రామస్థులు డీలర్ నుంచి బియ్యం తీసుకొనగా బియ్యంలో నూకలు అధికంగా ఉండటాన్ని వినియోగదారులు గమనించి ముక్కిన నూకల బియ్యం మాకొద్దంటూ రేషన్ దుకాణం ముందు నిరసనకు దిగారు. ముక్కిన, నూకలు కల్గిన బియ్యం తీసుకుని ఏం చేయాలని, వాటిని ఎలా తింటారని ప్రజలు ప్రశ్నించారు. రేషన్ దుకాణాలకు సరఫరా చేసేముందు బియ్యాన్ని సంబంధిత అధికారులు పరిశీలించకుండా గ్రామాలకు సరఫరా చేయడం సరికాదని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి నెల నాసిరకం బియ్యం సరఫరా చేయడం తగదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. నాసిరకం బియ్యంను గ్రామాలకు పంపుతున్న పౌరసరఫరాల అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. తమ గ్రామానికి నాణ్యమైన బియ్యం సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు జిల్లా ఉన్నతాధికారులకు సూచించారు.

### తాజా మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన మాజీ మంత్రి

**చిన్నకోడూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** హైదారాబాద్ హైటెక్ సిటీ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నకోడూరు మాజీ తాజా సర్పంచ్ కాముని ఉమేష్‌చంద్రను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ఆదివారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలన్నారు. ధైర్యంగా ఉండాలని ఉమేష్‌చంద్రకు మనోధైర్యాన్ని ఇచ్చారు.



సునీతామహేందర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బాబగూడ గ్రామ బిఆర్ఎస్ నాయకులు, పాల్గొన్న వజ్రేశ్‌యాదవ్, హరివర్ధన్‌రెడ్డి, ప్రభాకర్‌గౌడ్

## ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరికలు

**శామీర్‌పేట, సెప్టెంబరు 8, ప్రభాతవార్త**

కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చూసి పలువురు యువత కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని, బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరటం శుభపరిణామం అని మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, జడ్పీమాజీ చైర్మన్ పి.సునీతామహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం శామీర్‌పేటలోని ఎన్‌పిజిలో బాబగూడ గ్రామానికి చెందిన మండల రైతు సంఘం అధ్యక్షులు కృష్ణారెడ్డి, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు దీపక్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎస్.బాబుల్‌రెడ్డిలతో పాటు బిఆర్ఎస్ నాయకులు యువకులు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, డిసిసి అధ్యక్షులు ఎస్.హరివర్ధన్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్, మేడ్చల్ ఎ బ్లాక్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డిల సమక్షంలో పి.సునీతామహేందర్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్ గౌడ్, బాబగూడ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు వాసేదేవరెడ్డిల ఆధ్వర్యంలో వారు బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగ జరిగిన సమావేశంలో మల్కాజ్‌గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పి.సునీత మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి కాంగ్రెస్ పార్టీలో యువత, పలువురు నాయకులు చేరటాన్ని స్వాగతిస్తున్నామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన కాంగ్రెస్ నాయకులు గుర్తింపు ఉంటుందని, అందరు సమన్వయంతో కలిసి పార్టీని మరింత బలోపేతం చేయటానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు తూంకుంట మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, కౌన్సిలర్ ఎస్.మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎం.మహేందర్‌యాదవ్, కిషోర్‌యాదవ్, వి.అశోక్, రవి, సాయి, ఆనంద్, కె.కృష్ణారెడ్డి, వై.నాగేశ్వర్‌గౌడ్, బి.రాంరెడ్డి, పలు గ్రామాల కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబాలను పరామర్శించిన మైనంపల్లి హన్మంత్‌రావు



నాలిక నరేందర్ కుటుంబాన్ని పరామర్శించిన మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు

**శామీర్‌పేట, సెప్టెంబరు 8, ప్రభాతవార్త**

దేవరయాంజాల్ గ్రామంలో మాజీ ఎంపిపి నాలిక యాదగిరి సోదరుడు నాలిక నరేందర్ (44) ఆకస్మాత్తుగా మృతిచెందటంతో బాధిత కుటుంబ సభ్యులను మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు పరామర్శించి ప్రగాఢ సానుబూతిని తెలియజేశారు. ఆదివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్‌లో మాజీ ఎంపిపి నాలిక యాదగిరి సోదరుడు నాలిక నరేందర్ ఇటీవల ఆకస్మాత్తుగా మృతిచెందటంతో వారి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుబూతిని ఆయన తెలియజేసి ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలియజేశారు. దీనిలో ఆయనతో పాటు నాయకులు నక్క మురళీగౌడ్, ఆనంద్, శ్రీనివాస్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు. ఆ తరువాత దేవరయాంజాల్ గ్రామ మాజీ సర్పంచు కె.బోజేశ్వర్‌రావు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందటంతో ఆయన నివాసానికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు వెళ్లి పరామర్శించి బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుబూతిని తెలియజేశారు. గతంలో గ్రామ సర్పంచు కె.బోజేశ్వర్‌రావు పలు సేవలు అందించారని ఆయన మృతి తీరని లోటని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు అన్నారు. ఆయన వెంట పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ

**శామీర్‌పేట, సెప్టెంబరు 8, ప్రభాతవార్త**



బాధిత కుటుంబాల వారికి సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అందజేసిన దృశ్యం

తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని 8,9,1,4 వార్డులకు చెందిన వారు అనా రోగ్యంతో ఉండి హాస్పిటల్‌లో చికిత్సలో కోసం సిఎంరిలీఫ్‌ఫండ్ ఆర్థిక సహా యం ఐదు మందికి మంజూరు కావటంతో చెక్కులను బాధితులకు అందజేసి నట్లు తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు తెలిపారు. ఆదివారం ఆయన తూంకుంట మున్సిపల్ పరిధిలోని హకీంపేట్‌లో ఆయన ఆయన బాధితులకు చెక్కులను అందజేశారు. బాధితులు పుణ్యవతికి 55వేలు, అలీ అహ్మాద్‌కు 70వేలు, ప్రగతికి 70వేలు, దుర్గప్రసాద్‌కు 15,500 రూపాయలు, బిక్షపతికి 7,500రూపాయలు ఆర్థిక సహాయంగ ప్రభుత్వం నుంచి సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను వారికి అందజేసినట్లు చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు తెలిపారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయంను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## గొల్లగూడెంలో మూఢ నమ్మకాలపై అవగాహన

**మూఢ నమ్మకాలకు పేదలు బలి కావొద్దు : సారయ్య**

టేక్మాల్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త: చేతబడి బణామతి అనే మూడనమ్మకాల పేరుతో విలువైన ప్రాణాలను బలి చేయవద్దని భరాత నాస్థిక సమాజం జాతీయ అధ్యక్షులు జీడి సారయ్య అన్నారు. ఆదివారం మానవహక్కుల సంఘం వేదిక, సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్, దళిత బహుజన ఫ్రంట్, భారతనాస్థిక ఆధ్వర్యంలో గొల్లగూడెంలో మూడనమ్మకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల మెదక్‌ఖ పట్టణానికి చెందిన రాములును మూడనమ్మకాల అనుమానంతో కొట్టి చంపిన సంఘటనపై ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తెలుకునేందుకుగాను గ్రామాన్ని సందర్శించినట్లు వారు తెలిపారు. ఆధునికి కాలంలో శాస్త్ర సాంకేతిక రంగాల్లోన అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత తరుణంలో మూడనమ్మకాలను నమోద్దని అన్నారు. ప్రభుత్వం వెంటనే మూడనమ్మకాలనపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మృతి చెందిన రాములు కుంటుభాన్ని ప్రభుత్వం అధుకావాలన్నారు. ఇందులో దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి శంకర్, మానవ హక్కుల వేధిక రాష్ట్ర కార్యదర్శి హైమద్, రాష్ట్ర నాయకులు రోహిత్, దయసాగర్‌లున్నారు.

### టిపిసిసి అధ్యక్షుడిగా ఎంపికైన మహేష్‌కుమార్‌గౌడ్‌కు సన్మానం

**రామాయంపేట, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** తెలంగాణ పిసిసి అధ్యక్షులుగా ఎన్నికైన బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌ను పలువురు కలిసి ఘనంగా సన్మానించారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ టాపర్ సెల్ చైర్మెన్ కేశం నాగరాజుగౌడ్, వైస్ చైర్మెన్ శంభుల శ్రీకాంత్ గౌడ్, పల్లె రామచందర్‌గౌడ్, ముద్దగౌని భాస్కర్‌గౌడ్, బబ్బూరి సతీష్‌గౌడ్, తల్లా శ్రీనివాస్‌గౌడ్, సుధగాని వెంకటేష్‌గౌడ్, మాజీ ఎంపీపీ తాళ్ల పండరి గౌడ్ ఉన్నారు.

## కొడంగల్ వాసి రఘుప్రసాద్‌కు డాక్టరేట్

**కొడంగల్ రూరల్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :**



రఘుప్రసాద్

ఉస్మానియా యూనివర్సిటీలో ఖగోళ శాస్త్ర విభాగంలో డాక్టర్ జె. రుక్మిణి అసిస్టెంట్ ప్రొఫెసర్ పరివేక్షణలో ఎం నర్సింములు నిర్మల దంపతుల కుమారుడు కొడంగల్ వాసి రఘుప్రసాద్ నక్షత్రాల గమనంపై పరిశోధన గ్రంథాన్ని సమర్పించినందుకు గాను ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. ఇతని ప్రాథమిక విద్య కొడంగల్ పట్టణంలోని విశ్వభారతి పాఠశాలలో జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో 8, 10వ తరగతి పూర్తి చేసు కున్నాడు. ఇంటర్ విజ్ఞాన్ జూనియర్ కాలేజీలో చదువుకున్నాడు. మరియు డిగ్రీ తాండూర్ పట్టణంలో పీపుల్స్ డిగ్రీ కాలేజీలో కంప్లీట్ చేశాడు. బిఈడి పరిగి పల్లవి కాలేజీలో ఎంఎస్సీ ఉస్మానియా యూనివర్శిటీలో ఖగోళ శ్రాస్తం విభాగంలో పూర్తి చేసి అదే విభాగంలో జాతీయ మరియు అంతర్జాతీ సంప ద్కకియాలో పరిశోధన పత్రాలను సమర్పించారు. పిహెచ్‌డి పూర్తి చేసి డాక్టరేట్ బిరుదు అందుకున్నాడు. ఇందుకుగాను తల్లిదండ్రులు గురువులు చాలా అభినందించారు.

## మృతురాలి కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత



**తలకొండపల్లి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** రంగారెడ్డిజిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికిచెందిన జైనాబేగం అనారోగ్యంతో ఆదివారం మృతి చెందింది. గ్రామ బిఆర్ఎస్ నాయకులు ద్వారా విషయం తెలుసుకున్న వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ 3000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేవారు. ఈ కార్యక్రమంలో యాదయ్య పెటయ్య శ్రీకాంత్ రవి మల్లేష్ ఆంజనేయులు జంగయ్య కృష్ణయ్య గ్రామపెద్దలు నాయకులు పాల్గొన్నారు.

### ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ..



**తలకొండపల్లి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల (రంపూర్ గ్రామపంచాయతీ సంగాయిపల్లి) గ్రామానికి చెందిన పబ్బ మైసమ్మ అనారోగ్యంతో నిన్న రాత్రి మృతి చెందింది. గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పబ్బ సంపత్ కుమార్ ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ తెలంగాణ విషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3000 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ వార్డు సభ్యులు ఉదయ్ శంకర్ తిరుపతయ్య పబ్బ సంపత్ కుమార్ పబ్బచంద్రయ్య అబ్బ రామయ్య పబ్బ శీను వెంకటయ్య ఆనందం కృష్ణయ్య చెన్నకేష్ పబ్బ శేకర్ పబ్బ రమేష్ గ్రా మపెద్దలు నాయకులు పాల్గొన్నారు.

### సంగపల్లి గ్రామంలో..



**తలకొండపల్లి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త** తలకొండపల్లి మండలం సంగపల్లి గ్రామానికి చెందిన పబ్బ మైసమ్మ ఆకస్మికంగా మృతి చెందారు. గ్రామ స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్‌రెడ్డి మృతురాలి పట్ల సానుభూతి తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు 3000 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరపతిరెడ్డి రవీందర్‌రెడ్డి జనార్ధన్‌రెడ్డి రాములు వెంకటయ్య రమేష్ వినోద్ శీను తదితరులు పాల్గొన్నారు.

## క్రాడా ప్రాంగణంలో పిచ్చిమొక్కలు-ఆడుకునే దెట్లా



క్రీడా ప్రాంగణంలో పిచ్చిమొక్కల దృశ్యం

**కంది, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కాశీపూర్ గ్రామంలోని క్రీడా ప్రాంగణం పచ్చిమొక్కలతో నిండుకోవడంతో క్రీడాకారులు క్రీడాప్రాంగణాన్ని సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి గ్రామంలో అప్పట్లో క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసిన విషయం విధితమే. గ్రామాల్లో క్రీడా ప్రాంగణాన్ని అయితే ఏర్పాటు చేశారు కాని ప్రాంగణం చుట్టూ చెట్లతో ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని స్పోర్ట్స్ గ్రౌండ్ స్పెసిఫికేషన నిబంధనలు ఉన్నా ఏ గ్రామంలో కూడా అలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయలేనట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి క్రీడా ప్రాంగణం క్రీడాకారులకు వినియోగంలోకి వచ్చేల చూడాలని క్రీడాకారులు డిమాండ్ చేస్తున్నారు.

## సమాజం కోసం పరితపించిన విశ్వనాథ్ కోట

**-రాష్ట్ర ఆర్ఎస్ఎస్ ప్రముఖ్ వాసు జి**

**జహీరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** సమాజం అభ్యున్నతనికి నిరంతరం విశ్వనాథ్ కోట పరితపించారని రాష్ట్ర ఆర్ఎస్ఎస్ ప్రముఖ్ వాసు జి గుర్తు చేసుకున్నారు. ఆదివారం పట్టణంలోని ఆదర్శ విద్యాలయంలో ప్రముఖ సమాజ సేవకులు, ఆదర్శపాఠశాల, శిశుమందిర్ పాఠశాలల వ్యవస్థాపకులు, ఆర్ఎస్ఎస్ నగర సంగచాలక్ స్వర్గీయ విశ్వనాథ్ కోట సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్ఎస్ఎస్ ప్రముఖ్ వాసు జి మాట్లాడుతూ ప్రజల హృదయాల్లో విశ్వనాథ్ కోట చిరస్థాయిగా మిగిలిపోతారన్నారు. విశ్వనాథ్ కోట ఆదర్శాలను ముందుకు తీసుకుపోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారి, ఆదర్శ విద్యాలయం మాజీ అధ్యక్షులు బెజగం రాజేశ్వర్, ఆర్ఎస్ఎస్ ప్రముఖులు శేషారావు, హనుమంతరావు, మల్గాన్ చక్రవర్తులు, డాక్టర్ సురేష్ కులకర్ణి, శ్రీశైలం, ఆదర్శ విద్యాలయం ప్రిన్సిపాల్ పద్మావతి, ఆదర్శ విద్యాలయం అధ్యక్షులు కల్వ చంద్రశేఖర్, వ్యాపారులు సదానందం, కమల్ పల్లోడ్, బెజగం జగదీశ్వర్, బెజుగం వేణుగోపాల్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.





గౌడ్‌గాం జనవాడలో వినాయకుడిని పూజిస్తున్న భక్తులు

## గౌడ్‌గాం జనవాడలో ఘనంగా వినాయక చవితి

**నాగల్‌గిద్ద, సెప్టెంబరు 8, ప్రభతవార్త:** మండల పరిధిలోని గౌడ్‌గాం జనవాడ, కారముంగి, కరస్‌గుత్తి తదితర గ్రామాలలో శనివారం వినాయక చవతి పర్వదినాన్ని భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న మండపంలో వినాయకుడిని ప్రతిష్ఠించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలకు చేరుకున్న భక్తులు ప్రసాద వితరణ నిర్వహించారు.

## పంట పొలాల్లోకి వరద నీరు

**అయోమయంలో అన్నదాతలు**



పత్తిపంటలోకి చేరిన వరద నీటి దృశ్యం

**నాగల్‌గిద్ద, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన వర్షాలతో రైతులు సాగు చేస్తున్న పంటల్లోకి వరద నీరు చేరుకుంది. పంటపొలాల్లోకి వరద నీరు చేరుకోవడంతో అన్నదాలు అయోమయంలో పడ్డారు. పంటల సాగుకు పెట్టిన పెట్టుబడుల తిరిగి వస్తాయా అన్న అనుమానాలను రైతులు వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని ముక్తాపూర్‌తో పాటు గౌడ్‌గాం జనవాడ తదితర గ్రామాల్లో అన్నదాతల పరిస్థితి అయోమయంలో పడ్డారని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. రైతులు సాగు చేసుకుంటున్న పత్తి, సోయాబీన్ పంటలు పూర్తిగా వరద నీటిలో మునిగిపోయాయి. ఆదివారం మండలంలో 20 మిల్లి మీటర్ల వర్ష పాతం నమోదయిందని వాతావరణ రికార్డులు దృవీకరిస్తున్నాయి.

## వినాయక నవరాత్రులు ప్రశాంతంగా జరుపుకోవాలి

**-జిల్లా ఎస్‌పి ఉదయ్‌కుమార్‌రెడ్డి**




అల్లాదుర్గం సిఐ కార్యాలయాన్ని సందర్శిస్తున్న ఎస్‌పి ఉదయ్‌కుమార్‌రెడ్డి

**అల్లాదుర్గం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** వినాయక నవరాత్రి ఉత్సవాలు (నిత్యం పూజలు, నిమర్జనం) ప్రశాంత వాతావరణంలో భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని, అందుకు పోలీసులు తమ వంతు చొరవ తీసుకోవాలని జిల్లా ఎస్‌పి ఉదయ్‌కుమార్‌రెడ్డి సూచించారు. ఆదివారం అల్లాదుర్గంలోని సిఐ కార్యాలయాన్ని ఎస్‌పి సందంర్శించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ పండగలు ప్రశాంతంగా జరిగేలా పోలీసులు తమ వంతు కృషి చేయాలన్నారు. వినాయక నిమర్జనం సందర్భంగా ట్రాఫిక్ సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసులకు భక్తులు తమ వంతు సహకరించాలని, అయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ పండగలు ప్రశాంతంగా ముగిసేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా ఎస్‌పి ఉదయ్‌కుమార్‌రెడ్డి సర్కిల్ పరిధిలో నమోదైన కేసుల వివరాలను, ఎస్సీ, ఎస్టీ కేసుల వివరాలు, ఫోక్సో కేసులు, గ్రేవ్ కేసులలో అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసుల వివరాలను సిఐని అడిగి తెలుసుకున్నారు. నేరాల నియంత్రణకు ప్రతి పోలీసు ఠాణాలో పెట్రోలింగ్, విజిబుల్ పోలీసులు నిర్వహించాలన్నారు. ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని, సిసి కెమెరాలతో ప్రయోజనాలు అనేకం ఉంటాయన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ఉక్కుపాదం మోపాలని జిల్లా పోలీసులను ఆదేశించారు. కార్యక్రమంలో మెదక్ డిఎస్‌పి ప్రసన్నకుమార్, అల్లాదుర్గం సిఐ రేణుకరెడ్డి, సర్కిల్ పరిధిలోని ఆయా పోలీసు ఠాణా ఎస్ఐలు పాల్గొన్నారు.

## మంత్రి దామోదర్‌రాజనర్సింహ చాటిన ఔదార్యం

**అకాల మృతి చెందిన మహిళ కుటుంబానికి రూ,2 లక్షల అర్థిక సాయం..**



మృతురాలి కుంటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

**టేక్మాల్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త:** టేక్మాల్ గ్రామానికి చెందిన మంగళ శంకరమ్మ(62)అనే మహిళ వృద్ధురాలు నిద్రిస్తున్న సమయంలో శనివారం రాత్రి ఇళ్లు కూలడంతో మట్టీ పెళ్లల మధ్య ఇరుక్కొని అక్కడిక్కడే మృతి చెందింది. భర్త దత్తయ్య ప్రాణాలతో బయట పడ్డాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర నర్సింహ స్పందిస్తూ మృతిరాలి కుటుంబానికి 2 లక్షల రూపాయల ఆర్థిక సహయాన్ని ప్రకటించి ఔదార్యన్ని చాటారు. మృతురాలి మంగలి శంకరమ్మ అంత్యక్రియాలకు తక్షణ సాయంగా 11 వేల రూపాయలను అందజేశారు. కుటుంబాన్ని అన్ని విధాలుగా అదుకుంటామని భరోసా కల్పించారు. ఇందులో మంత్రి దామోదర్ ముఖ్య అనుచరుడు తాటి కొండ శ్రీధర్, మండల పార్టీ అధ్యక్షులు రమేష్, మండల నాయకులు మాన్‌కిషన్, మజర్, లక్ష్మణ్, నర్సింలు లతో పాటు తదితరులున్నారు.

## టిపిసిసి నూతన అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షులుగా బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ నియమితులైన సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి, స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పూజల హరికృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసే ప్రతి ఒక్కరికి తప్పకుండా గుర్తింపు లభిస్తుందన్నారు. బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. మహేష్‌కుమార్‌గౌడ్ సూచనల, సలహాల మేరకు సిద్దిపేటలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు.